www.velthuru.com

RNI TEL TEL/ 2019 / 78609

రంగారెడ్డి

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దినపత్రిక

సోమవారం 28 ఏప్రిల్ 2025

సంపుటి :06 సంచిక : 328 , పేజీలు : 12 వెల:రూ.5/-

TELANGANA, ANDHRA PRADESH



## కొత్త బ్రిడ్జి నిర్మాణం త్వరగా వంతెన పనులు పూర్తిచేసి ప్రజల ఇబ్బందులు దూరం చేస్తాం

- ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ వెలుతురు ఏప్రిల్ 27:**
జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా జైనథ్ మండలం తర్నం వద్దనున్న పాత వంతెను నేషనల్ 2 లో..

పదేండ్లలో తెలంగాణను దగదగలాడే విధంగా, అందరూ ఆశ్చర్యపోయేలా తెలంగాణ రాష్ట్రాన్ని నిర్మించుకున్నామని బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. వరంగల్ ఎల్కతుర్తిలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభలో కేసీఆర్ ప్రసంగించారు.






# పోడగొట్టుకున్న చోటనే వెతుక్కోవాలి..

- నయవంచక కాంగ్రెస్ ప్రభుత్వం అన్నిరంగాల్లో ఫెయిల్
- ఆపరేషన్ కగార్‌ను వెంటనే ఆపేయండి.. నక్సలైట్లతో చర్చలు జరపండి
- బుల్డోజర్ల కూల్చివేతలపై మౌనంగా ఉందామా..? హైడ్రాపై కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు
- తెలంగాణ పోలీసులకు గులాబీ బాస్ కేసీఆర్ స్ట్రాంగ్ వార్నింగ్..!
- తెలంగాణ నా కళ్ల ముందు ఇలా కావడం.. నాకు దుఃఖం కలిగిస్తుంది

**మొగోడు అని మొలక అలికేందుకు పిలిస్తే.. ఎలుక పిల్లను చూసి ఎల్లెలకల పడ్డడట..! కాంగ్రెస్ సర్కార్‌పై కేసీఆర్ సెటైర్లు**



### రైతుబంధు, రైతుబీమా కావాలని నన్ను ఎవరూ అడుగలేదు
### ఆనాడైనా.. ఈనాడైనా.. ఏనాడైనా తెలంగాణకు నెంబర్ వన్ విలన్ కాంగ్రెస్
### మూగబోయిన తెలంగాణ నినాదానికి జీవం పోసింది ఈ 'గులాబీ' జెండానే
### పదేండ్లలో తెలంగాణను దగదగలాడించాం..
### అందరూ ఆశ్చర్యపోయేలా రాష్ట్రాన్ని నిర్మించుకున్నాం

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 27:**
*"జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసి" శ్రీరామచంద్రుడు లంక మీద యుద్ధం చేసి రావణ సంహారం చేసి అయోధ్యకు తిరిగి రావాలనే ఆలోచనలో ఉన్నప్పుడు రాములవారి సోదరుడు లక్ష్మణుడు సహా చాలా మంది పెద్దలు లంక చాలా సువర్ణమయంగా ఉంది.. అద్భుతంగా ఉంది.. ఇంక మనం అయోధ్యకు ఎందుకు ఇక్కడ్నుంచే పరిపాలన చేద్దాం అంటారు.. దానికి శ్రీరామచంద్రుడు ఒప్పుకోరు.. కన్నతల్లిని, జన్మభూమిని మించినటువంటి స్వర్గం ఏది కూడా ఉండదు. కాబట్టి మనం అయోధ్యకే తరలిపోవాలని చెప్పి తిరిగి వచ్చారు అని కేసీఆర్ గుర్తు చేశారు.*

అదే స్ఫూర్తితో, చాలా గందరగోళ పరిస్థితిలో, దిక్కుతోచని స్థితిలో ఉన్నటువంటి.. ఆత్మహత్యలకు అలవాలమైన, వలసలకు నిలయమైనటువంటి.. వలసవాదుల విషకౌగిలిలో నలిగిపోతున్నటువంటి తెలంగాణను ఎట్టి పరిస్థితుల్లో విముక్తి చేయాలని స్వరాష్ట్రం సాధించాలని, జననీని, జన్మభూమిని మించింది లేదని చెప్పి నేను ఒక్కడిగా బయల్దేరి తెలంగాణ ఉద్యమానికి శ్రీకారం చుట్టాను. 25 ఏండ్ల క్రితం ఎగిరిన జెండా ఈ గులాబీ జెండా. చాలా మంది అవమానపరిచారు. ఎన్నో మాటలు అన్నారు. ఎగతాళి, అవహేళన చేశారు. మఖలో పుట్టింది పుబ్బలో పోతదని అన్నారు. కానీ అనేక మంది త్యాగాలతోని, వందలాది మంది బలిదానాలతోని, అనేక ఉద్యమాలతోని యావత్ తెలంగాణ అద్భుతమైన ఉద్యమమై ఎగిసిపడింది. ఒక సమయంలో తెలంగాణ యావత్ ఒక పక్కన నిల్చుని బరిగీసి నా తెలంగాణ అక్కడ పెట్టు అని నిలబడ్డ సందర్భం సృష్టించాం. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం అని కేసీఆర్ గుర్తు చేశారు. ప్రజలు దీవిస్తే అద్భుతమైన పదేండ్ల పాటు దగదగాలాడే తెలంగాణను తయారు చేసి, అందరూ బిత్తరపోయే విధంగా, ఆశ్చర్యపోయే విధంగా తెలంగాణను నిర్మాణం చేసుకున్నాం. 25 ఏండ్ల సుదీర్ఘ చరిత్రను ఇవాళ రజతోత్సవ సందర్భంగా వరంగల్‌లో జరుపుకుంటున్నాం. ఇప్పుడు కూడా కొందరు అడ్డుకుంటున్నారు. ఈ గడ్డకు ప్రత్యేకత ఉంది. రాణి రుద్రమ ఏలిన వీరగడ్డ. సమ్మక్క సారక్కల పోరగడ్డ, బమ్మెర పోతన కవిత మాధుర్యం పండించిన జీవగడ్డ.. ఈ వరంగల్ నేలకు వందనం చేస్తున్నా. మన అమరవీరులకు శిరస్సు వంచి నివాళు లర్పిస్తున్నా అని కేసీఆర్ పేర్కొన్నారు.

*1969లో మూగబోయిన తెలంగాణ నినాదానికి తిరిగి జీవం పోసింది ఈ గులాబీ జెండానే అని బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గుర్తు చేశారు. వరంగల్ ఎల్కతుర్తిలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభలో కేసీఆర్ ప్రసంగించారు.*

ప్రజలు పరిపాలన అప్పగిస్తే విధ్వంసమైన తెలంగాణను వికాసం వైపు నడిపించాను. కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశ్రయమిస్తే.. ఏప్రిల్ 27, 2001న జలదృశ్యంలో టీఆర్ఎస్ ఆవిర్భావం తెలంగాణ చరిత్రను మలుపుతిప్పిన మహోజ్వల ఘట్టం. కులం, మతం, పదవుల కోసం పుట్టలేదు.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పుట్టింది టీఆర్ఎస్ పార్టీ. పదవీ 5 లో..

## కేసీఆర్ మనసంతా విషంతో నిండిపోయింది

- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి.



**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 27:**
భారాస అధినేత కేసీఆర్ మనసంతా విషంతో నిండిపోయిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆయన ప్రసంగం మొత్తంలో కాంగ్రెస్‌ను విలన్‌లా చిత్రీకరించడం తప్ప ఇంకేమీ లేదని విమర్శించారు. మంచి సలహాలు, సూచనలు ఇస్తారేమోనని కేసీఆర్ ప్రసంగం విన్నామని, అందులో ఏమీ లేదని ఎద్దేవా చేశారు. భారాస రజతోత్సవాల సందర్భంగా ఎల్కతుర్తిలో కేసీఆర్ చేసిన ప్రసంగంపై పొంగులేటి మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ తీరును తప్పుబట్టారు. "గత సీఎం పరిపాలన వల్ల ధనిక రాష్ట్రం అప్పులపాలైంది. అప్పులున్నా.. ప్రజలకు సంక్షేమం అందిస్తున్నాం. తెలంగాణ ఇచ్చినందుకు కాంగ్రెస్‌ను విలన్‌గా చిత్రీకరిస్తున్నారా? కడుపంతా విషం నింపుకొని కేసీఆర్ మాట్లాడటం బాధ కలిగించింది. రెండుసార్లు భారాసకు అధికారం ఇస్తే.. ఎలా కొల్లగొట్టారో ప్రజలు గమనించారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి.. మంచి సలహాలు ఇస్తారని ఎదురుచూశాం. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఐదారు పర్యాయాలు అసెంబ్లీ జరిగింది. కేవలం రెండుసార్లే కేసీఆర్ వచ్చారు. అధికారంలో ఉన్నప్పుడు సచివాలయానికి కూడా కేసీఆర్ వెళ్లలేదు. కేసీఆర్ దొర మాదిరిగా పరిపాలిస్తే.. మా ప్రభుత్వం ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజలకు అందుబాటులో ఉంది. ప్రజలకు కాంగ్రెస్ అందిస్తున్న మంచి పాలన 2 లో..

## తెలంగాణలో భారీగా ఐఏఎస్ అధికారుల బదిలీ..

**ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం**




**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 27:**
తెలంగాణలో భారీగా ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు ఆదివారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావును ప్రభుత్వం నియమించింది. శాంతికుమారి ఈ నెల 30న పదవీ విరమణ చేయనుండడంతో ఆమె.. స్థానంలో రామకృష్ణారావుకు బాధ్యతలు అప్పగించింది. గుడ్ గవర్నెన్స్ వైస్ ఛైర్మన్‌గా శశాంక్ గోయల్‌ను నియమించింది. ఇండస్ట్రీ, ఇన్వెస్ట్‌మెంట్ సెల్ సీఈవోగా జయేశ్ రంజన్, పరిశ్రమలు, వాణిజ్యం ప్రత్యేక ముఖ్య కార్యదర్శిగా సంజయ్‌కుమార్‌కు బాధ్యతలు అప్పగించింది. ఫైనాన్స్ కమిషన్ మెంబర్ సెక్రెటరీగా స్మితా సబర్వాల్, కార్మికశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీగా దాన కిశోర్, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి (హెచ్ఎండీఏ 2 లో..

## ఆర్టీసీ తో నాకు ముందు నుండి మంచి సంబంధం ఉంది..

- తెలంగాణ ఆర్టీసీ రిటైర్డ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 5 వ వార్షిక జనరల్ బాడీ సమావేశం
- ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 27:**
లక్డికపూల్ సెంట్రల్ కోర్టు హోటల్ లో తెలంగాణ ఆర్టీసీ రిటైర్డ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 5 వ వార్షిక జనరల్ బాడీ సమావేశం.. ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ,రిటైర్డ్ ఉద్యోగులు.. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఆర్టీసీ తో నాకు ముందు నుండి మంచి సంబంధం ఉంది.. మా రాజకీయ గురువు చొక్కరావు గారు రవాణా శాఖ మంత్రి చేశారు.. ఇప్పుడు నేను రవాణా శాఖ మంత్రి గా ఉన్న ఎమ్మెస్సార్ వర్ధంతి సందర్భంగా వారికి నివాళులు..వారు ఆర్టీసీ చైర్మన్ గా ఎంతో సేవ చేశారు ఆర్టీసీ గత 10 సంవత్సరాల్లో సంస్థ మూసేస్తం పని అయిపోయింది అనే పరిస్థితి ఉండేది . నియామకాలు చేపట్టకుండా ఒక్క బస్సు కొనుగోలు చేయకుండా ఆర్టీసీ నీ విస్తరించకుండా నిర్వీర్యం చేశారు.. ఆర్థిక 2 లో..

## కాల్పుల విరమణకు కేంద్రాన్ని ఒప్పించండి

- రేవంత్ ను కోరిన శాంతి చర్చల కమిటీ

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 27:**
మావోయిస్టులతో కేంద్రం చర్చలు జరిపేలా చొరవ తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డికి శాంతి చర్చల కమిటీ నేతలు విజ్ఞప్తి చేశారు. కాల్పుల విరమణకు కేంద్రాన్ని ఒప్పించాలని సీఎంను కోరారు. ఈ మేరకు శాంతిచర్చల కమిటీ కన్వీనర్ జస్టిస్ చంద్రకుమార్ సీఎంకు వినతిపత్ర అందజేశారు. దీనిపై స్పందించిన సీఎంరేవంత్‌రెడ్డి.. నక్సలిజాన్ని తమ ప్రభుత్వం సామాజిక కోణంలోనే చూస్తుందన్నారు. శాంతి భద్రతల అంశంగా పరిగణించదని చెప్పారు. గతంలో నక్సలైట్లతో చర్చలు జరిపిన అనుభవం సీనియర్ నేత జానారెడ్డికి ఉంది.. ఈ అంశంపై సీనియర్ నేత జానారెడ్డి సలహాలు, సూచనలు తీసుకుంటాం.. మంత్రులతో చర్చించి ఒక నిర్ణయాన్ని తీసుకుంటామని తెలిపారు. సిఎం ను కలిసిన శాంతి చర్చల కమిటీ లో కన్వీనర్ జస్టిస్ చంద్రకుమార్, ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ అన్వర్ ఖాన్, దుర్గాప్రసాద్, జంపన్న, రవి చందర్ ఉన్నారు.



ముఖ్యమంత్రి ని కోరారు శాంతి చర్చల కమిటీ నేతలు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు .

# చేపలు పట్టడానికి వెళ్లి ప్రమాద వాశాత్తు వ్యక్తి మృతి



**శంకర్ పల్లి వెలుతురు ఏప్రిల్ 27**

శంకర్ పల్లి మున్సిపల్ బుల్కాపూర్ శివారులో గల గూడెపు ఒడక కుంట లో (చెరువు) గడ్డం లక్ష్మయ్య (44) నిన్న మధ్యాహ్నం 12 గంటలకు శవంగా కనిపించడంతో, మృతుని భార్య గడ్డం జయమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృత దేహాన్ని చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి విచారణ చేస్తున్న పోలీసులు.. భార్య జయమ్మ ఫిర్యాదు మేరకు, తన భర్త మొన్న ఉదయం 10 గంటల నుండి కనపడటం లేదని, చుట్టు పక్కల వెతకగా ఈ రోజు ఇలా కనపడగా, తన భర్త కి మూర్ఛ లేదా ఫిట్స్ వస్తాయని, చేపల కోసం చెరువులోకి వెళ్ళగానే ఫిట్స్ వచ్చినట్లుగా కనపడుతుందని, గతంలో కూడా తన భర్త కి 4-5 సార్లు ఫిట్స్ వచ్చి కింద పడిపోయాడని తెలిపింది. మృత దేహాన్ని పోస్ట్ మార్టం చేసి కుటుంబ సభ్యులకు ఇచ్చి విచారణ చేస్తున్నామని శంకరపల్లి సీఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

# ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చౌటుప్పల్ మార్కెట్ యార్డ్ లో తడిసిన వరి ధాన్యాన్ని పరిశీలించి రైతులను ఆదుకుంటానని హామీ



**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ ఏప్రిల్ 27 :**

స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అకాల వర్షాలతో తడిసిన వరి ధాన్యాన్ని పరిశీలించి రైతులను ఆదుకుంటానని, అధికారులతో మాట్లాడి మార్కెట్ యార్డ్ విస్తరణకు కావలసిన తగు చర్యలు నిమిత్తం సిఫారసు చేస్తామని, ఆమె ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకులో ఇంద్రసేనారెడ్డి, తాహసిల్దార్ హరికృష్ణ, ఆర్ ఐ , మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ఎం.ఏ.ఓ నాగరాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, పబ్బురాజు గౌడ్, బోయ దేవేందర్, నరసింహ గౌడ్, తదితరులు పాల్గొన్నారు .

# మేడే ఉత్సవాలను సీఐటీయు ఆధ్వర్యంలో వాడ వాడన నిర్వహించాలి

- సీఐటీయు మండల కన్వీనర్ గొరిగే సోములు




**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 27**

పని గంటల పోరాటాల ప్రతీక మేడే వారోత్సవాలను వాడ,వాడనా వీధి, వీధినా ఘనంగా నిర్వహించాలని, సిఐటియు మండల కన్వీనర్ గొరిగే సోములు అన్నారు. స్థానిక సీఐటీయూ మండల కార్యాలయంలో, సీఐటీయూ మేడే వారోత్సవాల జయప్రదంకై మండల ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, చికాగోలో చిందిన రక్తంతో పనిగంటల పోరాటం ఫలించి ప్రపంచం వ్యాప్తంగా, జరుపుకోవటం జరుగుతుందని, మండల వ్యాప్తంగా అన్ని వర్గాల కార్మికులు మేడే సందర్భంగా వాడ, వాడన అరుణ పథకాన్ని ఆవిష్కరించి ర్యాలీలు నిర్వహించాలని కార్మికులంతా పాల్గొనాలాన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం,బందెల బిక్షం,నకిరేకంటి రాము, బూడిద బిక్షం, వంగాల మారయ్య,గాదె ఎల్లయ్య,బూడిద మారయ్య,వడ్లకొండ రమేష్ ల్,జినుక లింగయ్య, ఉప్పునూతల నర్సింహా,బొడ్డు సాలయ్య,మత్యగిరి, మంటే అంజయ్య, గాదె చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేట మండలంలో భూభారతి అవగాహన సదస్సు

- ఎజాజ్ అలీ ఖాన్ మండల వ్యవసాయ అధికారి

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 27**




మండల భూభారతి అవగాహన సదస్సు ఈనెల 29 తారీకు ఉదయం 9.30 గంటలకు రామన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ నందు నిర్వహించబడును. ఇట్టి కార్యక్రమమునకు ఎమ్మెల్యే వేముల వీరేశం, జిల్లా కలెక్టర్, ఆర్డీవో మరియు తాసిల్దారు భూభారతి చట్టం గురించి మండల ప్రజలకు, రైతులకు అవగాహన చేసేదరు. కావున రామన్నపేట మండలం ప్రజలు, రైతులు ఇట్టి కార్యక్రమంలో హాజరు కావాలని మనవి చేయడమైనది .ఇట్లు, ఎజాజ్ అలీ ఖాన్, మండల వ్యవసాయ అధికారి రామన్నపేట

# కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు ఆధ్వర్యంలో రజతోత్సవ సభకు భారీగా తరలి వెళ్లిన టిఆర్ఎస్ శ్రేణులు..




**కూకట్ పల్లి ఏప్రిల్ 27 వెలుతురు:**

శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు ఆధ్వర్యంలో ఆదివారం వరంగల్ లో జరిగిన రజతోత్సవ సభకు టిఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. తొలుత మాధవరం నగర్ కాలనీ బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్ కార్యాలయం దగ్గర బీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరించుకొని డివిజన్ లో డప్పు వాయిద్యాలతో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులతో కలిసి సభ ప్రాంగణానికి బయలుదేరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాధవరం రోజా దేవి మాట్లాడుతూ శేర్లింగంపల్లి నియోజకవర్గం ప్రజలకు భారత రాష్ట్ర సమితి 25 వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ పార్టీని స్థాపించి 14 సంవత్సరాలు రాష్ట్రంలో ఉన్న ప్రజలందరినీ కలుపుకొని పోరాటం చేసిన యోధుడు తెలంగాణ జాతిపిత రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. కేసీఆర్ 14 ఏళ్లు పోరాడి తెలంగాణను తీసుకొచ్చి పది సంవత్సరంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేసి దేశంలోనే రాష్ట్రాన్ని నంబర్ వన్ గా తీర్చిదిద్దిన ఘనత కెసిఆర్ ది అన్నారు. కాంగ్రెస్ పార్టీ, ఇతర పార్టీలు రాష్ట్రాన్ని పాలించి అభివృద్ధి చేయలేకపోయారని ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 16 నెలల్లో ప్రజల్లో వ్యతిరేకత తెచ్చుకున్నారని రాబోయే రోజుల్లో కేసీఆర్ కి ఓటు వేసి మళ్లీ ముఖ్యమంత్రి చేసి రాష్ట్రాన్ని నెంబర్ వన్ గా చేసుకోవాల్సిన బాధ్యత మన అందరి మీద ఉందని అన్నారు. తెలంగాణను తెచ్చిన కేసీఆర్ కి తెలంగాణ ప్రజలు అందరూ రుణపడి ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు, టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, ఉద్యమకారులు, మహిళా నాయకురాలు, విద్యార్థి విభాగం నాయకులు, కెసిఆర్ అభిమానులు, బీఆర్ఎస్ పార్టీ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# రజతోత్సవ సభకు భారీగా తరలిన గులాబీ దండు




**కొల్చారం, వెలుతురు న్యూస్ ఏప్రిల్ 27:**

వరంగల్ జిల్లా హనుమకొండ లోని ఎలుకతుర్తిలో బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టిఆర్ఎస్ రజతోత్సవ సభకు కొల్చారం మండల వ్యాప్తంగా నాయకులు, కార్యకర్తలు ఆదివారం భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. గ్రామ గ్రామాలలో టిఆర్ఎస్ జండా ఎగరవేసి రజతోత్సవ సంబరాలు ప్రారంభించారు. బి ఆర్ ఎస్, కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్ నినాదాలతో పల్లెలు హోరెత్తాయి. ఈ సందర్భంగా తాజా మాజీ జెడ్పిటిసి మేఘమాల సంతోష్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ సాధించిన యోధుడు కెసిఆర్ అని, తెలంగాణ అభివృద్ధి కెసిఆర్ తోనే సాధ్యమవుతుందన్నారు. కాంగ్రెస్ అసమర్థ పాలనకు విసుగు చెందిన ప్రజలు మళ్లీ కెసిఆర్ రావాలని కృకలు వేస్తున్న ఉత్సాహంతో సభకు తరలి వస్తున్నారన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎలక్షన్లలో గ్రామాలలో గులాబీ జెండా ఎగరడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. వరంగల్ సభ దూరాభారం కావడంతో కార్యకర్తలు పరిమిత సంఖ్యలోనే వెళుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గౌరీ శంకర్ గుప్తా, యువత అధ్యక్షుడు సంతోష్ రావు, మాజీ సర్పంచ్ చందర్, చిన్నారం ప్రభాకర్, బూతు పురం శేఖర్, శ్రీధర్ గౌడ్, కరెంటు రాజా గౌడ్, ముత్యం ప్రవీణ్ కుమార్,



జూలకంటి సంగమేశ్వర్, మాజీ ఉప సర్పంచ్ చెన్నయ్య, చిన్న రాములు, గ్రామ అధ్యక్షుడు దుర్గాప్రసాద్ గౌడ్, అరికెల నాగయ్య, వై కృష్ణ, సిహెచ్ కృష్ణ, మాజీ సర్పంచ్ నెల్లి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు

# వ్యవసాయ మార్కెట్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన బిజెపి నేతలు



**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ ఏప్రిల్ 27 :**

భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్, మండల అధ్యక్షులు కడారి కల్పన యాదవ్, కైరం కొండ అశోక్ అధ్యక్షతన మార్కెట్లో ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు పోసిన వరి ధాన్యం పూర్తిగా ఆదివారం రోజు ఉదయం వర్షానికి తడిసినది.ధాన్యం రాశుల నుండి వర్షపు నీరు వెళ్లడంతో వరి ధాన్యం కూడా వర్షపు నీరుతో కలిపి కాలువల ద్వారా బయటకు వెళుతున్నది, ధాన్యం పోసిన రైతులకు పట్టాలు సరిగ్గా ఇవ్వకపోవడం, కొందరికి అసలే పట్టాలు లేకపోవడం వలన అకాల వర్షంతో పూర్తిగా తడిచినది పంట పొలాల నుండి రైతులు వరి ధాన్యం ఇక్కడికి తెచ్చి 15 రోజులు దాటుతున్న మ్యాచరు వచ్చిన వాటిని కూడా కొనుగోలులో జాప్యం చేయడంతో ఈ నష్టం వాటిల్లినది తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతులు నష్టపోకుండా చూడాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తున్నది మరి కొద్ది రోజులు ఈ అకాల వర్షాలు ఉన్నాయని తెలిసి కూడా పట్టాలు అందించకపోవడం కొనుగోలు చేయకపోవడం సంబంధిత అధికారులది తప్పుగా మా పార్టీ భావిస్తుంది. అందువల్ల ఏ ఒక్క రైతు కూడా నష్టపోకుండా చూచే బాధ్యత సంబంధిత అధికారులదే అని, మ్యాచరు వంక పెట్టి, తడిసిన ధాన్యం కలర్ చేంజ్ అయిందని రైస్ మిల్ వాళు తీసుకుంటా లేరని ఎలాంటి షరతులు లేకుండా ధాన్యం రైతుల నుండి తీసుకోవాలని, రైతులకు సుత్తిలి, హమాలి కూడా కేంద్ర ప్రభుత్వమే భరిస్తున్నది అయిన ఈ రాష్ట్ర ప్రభుత్వం రైతుల దగ్గర వసూలు చేస్తున్నది. ఈ కార్యక్రమంలో దూడల బిక్షం గౌడ్, కడారి కల్పన యాదవ్, కైరం కొండ అశోక్, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, చినుకని మల్లేశం యాదవ్, ఊడుగు వెంకటేశం గౌడ్, ఉబ్బు బిక్షపతి, కట్ట కృష్ణ, కడారి ఐలయ్య, దిండు భాస్కర్, వనం ధనంజయ, రాధారపు సత్తయ్య, కడవేరు పాండు తదితరులు పాల్గొన్నారు

# క్లాత్ మర్చంట్ అసోసియేషన్ చౌటుప్పల్ ఆధ్వర్యంలో కాశ్మీర్లో పర్యాటకుల పై జరిగిన ఉగ్రవాదుల దాడి కి నిరసన కార్యక్రమం

**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ ఏప్రిల్ 27 :**

పట్టణ పరిధిలో ఈ నెల 22వ తారీఖున జమ్ము కాశ్మీర్ లో జరిగిన ఉగ్రవాదుల దాడికి నిరసనగా ఆదివారం రోజు చౌటుప్పల్ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు నిరసన కార్యక్రమం చేశారు, అసోసియేషన్ సభ్యులందరూ బంద్ చేసి సాయంకాలం చనిపోయిన పర్యాటకుల కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, రెండు నిమిషాలు మౌనం పాటించి అలాగే చనిపోయిన వారికి కొవ్వొత్తులు వెలిగించి వారి ఆత్మ శాంతి చేకూరాలని భగవంతుని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు జిల్లా బిక్షం మాట్లాడుతూ 140 కోట్ల జనాభా కలిగిన భారతదేశంపై ఉగ్రవాదం జరపడం సమంజసం కాదని భారత దేశ జనాభా కలిసికట్టుగా ఉంటే ఉగ్రవాదుల్ని తుద ముట్టించవచ్చని అన్నారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జిల్లా చంద్రం, కార్యదర్శి సుంకి గణేష్, కర్నాటి శ్యామ్, పిల్లలమర్రి అశోక్, కర్నాటి శంకరయ్య, పున్న సత్యనారాయణ, జిల్లా బిక్షం, యాదగిరి, రామకృష్ణ, గోశిక కరుణాకర్, రవి, శేఖర్, లక్ష్మయ్య, కిషన్ లాల్, ఇమ్మడి గణేష్, రాబిన్ సింగ్, దినేష్ తదితరులు పాల్గొన్నారు




(మొదటి పేజీ తరువాయి..)

# కొత్త బ్రిడ్జి నిర్మాణం త్వరగా వంతెన పనులు పూర్తిచేసి ప్రజల ఇబ్బందులు దూరం చేస్తాం

హైవే అధికారులు ఆదివారం కూల్చివేశారు. 2023 సంవత్సరంలో వర్షాలకు తర్నం వంతెన దెబ్బతిన్నది. అదే స్థానంలో కొత్త బ్రిడ్జి నిర్మాణం చేయడం కోసం పాత వంతెను బ్లాస్టింగ్ ద్వారా కూల్చివేశారు. ఈ ప్రక్రియను ఎమ్మెల్యే పాయల్ శంకర్ స్వయంగా పరిశీలించారు. త్వరగా వంతెన పనులు పూర్తిచేసి ప్రజల ఇబ్బందులు దూరం చేస్తామని పేర్కొన్నారు. డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, (R&B) NH నిర్మల్ సబ్ డివిజన్ అధికారులు. తదితరులు పాల్గొన్నారు

# కేసీఆర్ మనసంతా విషంతో నిండిపోయింది

గురించి తట్టుకోలేక కేసీఆర్ విషం కక్కారు. గతంలో వరి వేస్తే ఉరి అని చెప్పి.. కేసీఆర్ మాత్రం 150 ఎకరాల్లో వరి వేశారు. దెయ్యాలు వేదాలు వల్లించినట్లు కేసీఆర్ మాట్లాడుతున్నారు. గత భారాస ప్రభుత్వం కాంట్రాక్టర్లకు రూ.82 వేల కోట్లు బకాయిలు పెట్టింది. సర్పంచులకు కాంగ్రెస్ బకాయిలు పెట్టిందని కేసీఆర్ అంటున్నారు. మా ప్రభుత్వం వచ్చాక సర్పంచులే లేరు. మా ప్రభుత్వంలో సర్పంచులు ఒక్క రూపాయి పని కూడా చేయలేదు. అధికారంలోకి రావాలని కేసీఆర్ పగటికలలు కంటున్నారు. భారాస సభకు ఆటంకాలు సృష్టించామని కేసీఆర్ ఆరోపించారు. సభకు అసలు ఆటంకం సృష్టించలేదు.. మేం ఇబ్బంది పెట్టి ఉంటే సభ జరిగేదా? ఆ పార్టీ నేతలు అడిగినన్ని బస్సులను సభకు పంపాం. గత సీఎం పరిపాలన వల్ల ధనిక రాష్ట్రం అప్పులపాలైంది" అని శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు.

# తెలంగాణలో భారీగా ఐఏఎస్ అధికారుల బదిలీ..


వెలుపల) టీకే శ్రీదేవి, పట్టణాభివృద్ధిశాఖ కార్యదర్శిగా (హెచ్ఎండీఏ పరిధి) ఇలంబర్తి, జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఆర్వీ కర్ణన్‌ను నియమించింది. ఫ్యూచర్ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్‌గా కే శశాంక, జెన్‌కో సీఎండీగా ఎస్ హరీశ్, రాష్ట్ర మానవహక్కుల కమిషనర్ సెక్రటరీ-సీఈవోగా నిఖిల, ఆరోగ్యం-కుటుంబ సంక్షేమశాఖ డైరెక్టర్‌గా సంగీత సత్యనారాయణ, దేవాదాయశాఖ డైరెక్టర్, యాదగిరిగుట్ట దేవస్థానం ఈవోగా ఎస్ వెంకటరావు, సెర్ప్ అదనపు సీఈవోగా పీ కాత్యాయనీదేవి, ఇండస్ట్రీ-ఇన్వెస్ట్‌మెంట్ సెల్ అదనపు సీఈవోగా ఈవీ నర్సింహారెడ్డికి బాధ్యతలు అప్పగించింది. జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ హేమంత్ సహదేవ్‌రావు, టీజీఎంఎస్ఐడీసీ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఫణీంద్రారెడ్డి, పంచాయతీరాజ్ - గ్రామీణాభివృద్ధిశాఖ జాయింట్ కమిషనర్‌గా కధివరన్, హైదరాబాద్ అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)గా విద్యాసాగర్, పీ ఉపేంద్రారెడ్డి (నాన్‌కేడర్)ని హెచ్ఎండీఏ సెక్రెటరీగా నియమిస్తూ సీఎస్ ఉత్తర్వులు జారీ చేశారు.

# ఆర్టీసీ తో నాకు ముందు నుండి మంచి సంబంధం ఉంది..



ఇబ్బందులు ఉన్నాయి.. మీ సమస్యలు ప్రభుత్వం దృష్టికీ తీసుకుపోయి ముఖ్యమంత్రి గారితో మాట్లాడతాం.. కొత్త నియామకాలు చేస్తున్నాం, కొత్త బస్సులు కొనుగోలు చేస్తున్నాం..ఆర్టీసీ నీ విస్తరిస్తున్నాం ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమం, ఆర్టీసీ పరిరక్షణ, ప్రయాణికుల సౌకర్యం దృష్టిలో పెట్టుకొని పని చేస్తున్నాం.. వీటికే అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం.. ఆర్టీసీ నీ మూసివేస్తున్నాం అనే పరిస్థితి నుండి.. డిసెంబర్ 9 మహా లక్ష్మి తరువాత ఆర్టీసీ ప్రగతి లోకి వచ్చింది ఆర్టీసీ లో పని చేసిన వారు జీవితకాలం అంత ఆర్టీసీ బాగుండాలని ఆలోచిస్తారు.. అందుకే ఆర్టీసీ ముందుకు పోతుంది ఆర్టీసీ కార్మికులతో మనకి ఫెవికల్ బాండ్ ఉంటది ఆర్టీసీ మీకు షెల్టర్ ఇచ్చింది మీ పిల్లలను చదివించుకోవడానికి మంచి అవకాశం ఇచ్చింది.. పెన్షన్ అనేది ఆనాటి నుండి లేదు మేము నిర్ణయించేది కాదు తరాలుగా ఉన్న అంశం ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయి 40 వేల కోట్లు పనులు జరిగి బిల్లులు చెల్లించాల్సినవి ఉన్నాయి తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం వచ్చే నాటికి 2023 లో సీసీఎస్ లా 682 కోట్ల బకాయిలు ఉన్నాయి ..ఇపుడు దానిని 450 కోట్లకు తగ్గించాం..దానిని జీరో చేస్తాం పీఎఫ్ బకాయిలు 1373కోట్లు ఉంటే దానికి 580 కోట్లకు తగ్గించాం రిటైర్మెంట్ అయిన పేమెంట్స్ ఏరోజు రిటైర్డ్ అయితే అదే రోజు చెల్లింపులు చేసేలా చూస్తున్నాం ఇవి ఒకేరోజు పరిష్కారమయ్యే సమస్యలు కావు రవాణా కు ఆర్టీసీ లైఫ్ లైన్ ఎక్కడికిపోయిన ఎమ్మెల్యేలు వారి నియోజకవర్గానికి బస్సులు కావాలని అడుగుతున్నారు ప్రస్తుత ఉద్యోగుల దగ్గరకు వెళ్ళి చెప్పాలి.. ఆర్టీసీని పరిరక్షించుకుందాం.. ప్రతి నెల ఆర్టీసీకి 300 కోట్లు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి గారు ఆర్టీసీ పై సానుకూలంగా ఉన్నారు. సమస్యలు పరిష్కారం చేసుకుందాం మేము కారుణ్య నియామకాలు చేశాం. కొత్త నియామకాలు చేశాం. బస్సులు కొనుగోలు చేశాం.. సంస్థను పరిరక్షిస్తూ దానిని విస్తరిస్తున్నాం.. మీ సలహాలు ఇస్తే స్వీకరిస్తం మీరంతా తెలంగాణ ఉద్యమంలో భాగస్వాములు..ఆర్టీసీ దేశంలోనే నంబర్ 1 ఉండాలి రాజకీయ ప్రేరేపితమైన అంశాల్లో పడి సంస్థను ఇబ్బంది పెట్టద్దు..

# చౌటుప్పల్‌లో బీఆర్ఎస్ జెండా ఆవిష్కరణ సభకు బస్సు ప్రారంభించిన కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి



**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ ఏప్రిల్ 27 :**

మున్సిపాలిటీ పరిధిలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. మునుగోడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించి, అనంతరం వరంగల్‌లో ఇవే రోజు జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభకు బయలుదేరే బస్సును జెండా ఊపి ప్రారంభించారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో బస్సుల్లో వరంగల్‌కు పయనమయ్యారు. ఈ సందర్భంగా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ సాధించిన విజయాలను ప్రజలకు తెలియజేయడం, రాబోయే కాలంలో పార్టీ అభివృద్ధి ప్రణాళికలను వివరించడం కోసం ఈ సభ ఎంతగానో అవసరమని పేర్కొన్నారు చౌటుప్పల్ ప్రాంతం మొత్తం ఉత్సాహభరిత వాతావరణంలో మునిగిపోయింది కార్యకర్తలు, నాయకులు సభ విజయవంతానికి పెద్ద ఎత్తున స్పందించారు.

## ఎల్బీస్టేడియంలో క్రికెట్ ఆడి అలరించిన మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 27:**
ఎల్బి స్టేడియంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ టి 20 ఛాంపియన్షిప్ క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో "క్రికెట్ ఖేలో నషా చోడో" నినాదంతో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం.. క్రికెట్ ఆడి ఆటగాళ్లలో ఉత్సాహాన్ని నింపిన మంత్రి పొన్నం ప్రభాకర్ మంత్రి పొన్నం ప్రభాకర్ బ్యాటింగ్ కి .. బౌలింగ్ వేసిన ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిణ్ రెడ్డి.. టాస్ వేసి క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్ అనంతరం ప్లేయర్లకు జెర్సీ అందజేత..

## నియమిత పదవుల్లో కాంగ్రెస్ పార్టీ బీసీలకు ప్రాధాన్యత కల్పించాలి

- **సమాచార హక్కు (ఆర్టీఐ) కమిషనర్ గా బీసీని నియమించాలి.**
- **జాజుల లింగంగౌడ్**



**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 27:**
నియమిత పదవుల్లో కాంగ్రెస్ పార్టీ బీసీలకు ప్రాధాన్యత కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకే సామాజిక వర్గానికి ప్రాధాన్యతను ఇస్తూ వారికే కార్పొరేషన్ పదవులు కట్టబెడుతున్నారని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కష్టపడిన బీసీలను గుర్తించి వారికి న్యాయం చేయాలని కోరారు ద్వితీయ శ్రేణి బీసీ నాయకులు ఎప్పుడు కార్యకర్తలుగానే ఉంటున్నారని వారికి పదవుల పంపకం విషయంలో తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు ప్రస్తుతం ఖాళీగా ఉన్న సమాచార హక్కు కమిషనర్ (ఆర్టీఐ) గా బీసీని నియమించాలని,ముగ్గురిని ఆర్టీఐ కమీషన్ సభ్యులుగా నియమించాలని కోరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉండాలని అన్నారు.

### గోపా గౌరవ అధ్యక్షులు ముత్యం వెంకన్న తండ్రి బిక్షం గౌడ్ కుటుంబానికి గోపా మరియు కేజీకేఎస్ జిల్లా నాయకుల పరామర్శ .



**మహబూబాబాద్ జిల్లా వెలుతురు ఏప్రిల్ 27:**
మహబూబాబాద్ జిల్లా గోపా-జిల్లా గౌరవ అధ్యక్షులు బిఆర్ఎస్ జిల్లా నాయకులు ముత్యం వెంకన్న గౌడ్ తండ్రి ముత్యం బిక్షం గౌడ్ ఇటీవల మరణించగా కేజీకేఎస్ జిల్లా జిల్లా అధ్యక్షులు యమగాని వెంకన్న గౌడ్, సమ్మెట వెంకన్న గౌడ్ గౌడ సంఘాల కన్వీనర్, మోడెం వెంకటేశ్వర్లు, కేజీ కేఎస్ మండల కార్యదర్శి, గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్, కాంగ్రెస్ నాయకులు రాములు ఆదివారం వారి కుటుంబాన్ని పరామర్శించి బిక్షం గౌడ్ చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించారు.

## అంబర్ పేట అలీకేఫ్ నుంచి వరంగల్ సభకు కదిలిన గులాబీ దండు..



**వెలుతురు,హైదరాబాద్ 27ఏప్రిల్:**
వరంగల్ లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు అంబర్ పేట డివిజన్ అలీ కేఫ్ నుంచి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎర్రబోలు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. సీనియర్ నాయకులు రామారావు యాదవ్, లింగారావు, నాగనూరి రమేష్, ఎండి నహీం, దేవేందర్, దయాకర్, సురేష్ గౌడ్, నగేష్ ముదిరాజ్, మల్లేష్ యాదవ్ తదితరులతో పాటు 200 మంది బస్సులు, కార్లలో వరంగల్ కు బయలుదేరారు. అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ నేతృత్వంలో పార్టీ శ్రేణులు "జై తెలంగాణ", "జై కేసీఆర్" నినాదాలతో ప్రాంతాన్ని మార్మోగించారు. కార్లు, బస్సుల్లో శ్రేణులు ఊరేగింపుగా వరంగల్ సభకు వెళ్లారు. మాజీ హెూం శాఖ మంత్రి మహమూద్ అలీ జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ...ప్రజల ఆకాంక్షలు నెరవేరాలని, మళ్లీ బిఆర్ఎస్ పార్టీ అధికారం దిశగా, ప్రజల సమస్యలపై పోరాటం చేస్తామని వారు ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### కేసీఆర్ నాయకత్వమే రాష్ట్రానికి శ్రీరామరక్ష

- అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్



**వెలుతురు హైదరాబాద్ 27ఏప్రిల్:**
కేసీఆర్ నాయకత్వమే రాష్ట్రానికి శ్రీరామరక్ష అని అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని వరంగల్ లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు కాచిగూడ డివిజన్ నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎ త్తున తరలివెళ్లారు. ఈ సందర్భంగా కాచిగూడలో డివిజన్ ఇంచార్జ్ డాక్టర్ బద్దుల శిరీష ఓం ప్రకాష్ యాదవ్, స్థానిక నాయకులు కార్యకర్తలతో కలిసి ఆ పార్టీ జెండా ఆవిష్కరించారు. అనం తరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ ఇంటి పార్టీ అని, కేసీఆర్ నాయకత్వమే రాష్ట్రానికి శ్రీరామ రక్ష అని పేర్కొన్నారు. ప్రతీ కార్యకర్త పార్టీ కోసం ఒక సైనికుడిగా పనిచేయాలని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ మరో మారు పాగా వేయనున్నట్టు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెప్పుల వ్యాపారి లక్ష్మీనారాయణ దశదిన కర్మకు హాజరైన సమ్మి గౌడ్ చిలువేరు

- **అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించి 1 క్వింటా బియ్యం అందజేత**
- **నిరుపేదలకు అండగా నిలుస్తున్న సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్**



**కేసముద్రం వెలుతురు ఏప్రిల్ 27:**
కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని అమీనాపురం గ్రామానికి చెందిన దేవరకొండ లక్ష్మీనారాయణ(గౌతమి ఫుట్ వేర్) ఇటీవల మరణించగా విషయం తెలిసిన వెంటనే స్పందించి ఆదివారం లక్ష్మీనారాయణ దశదిన కర్మకు హాజరై లక్ష్మీనారాయణ కుమారుడు సాగర్ తో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, లక్ష్మీనారాయణ చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత గోపా డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్. అనంతరం వారి కుటుంబానికి 1క్వింటా బియ్యాన్ని అందజేసి, వారికి సమ్మి గౌడ్ ఫౌండేషన్ నుండి అన్ని విధాలుగా సహాయ సహ కారాలు ఎల్లప్పుడూ ఉంటాయని మనోధైర్యాన్ని కల్పించారు. నిరుపేదలకు అండగా నిలబడి సహాయాన్ని అందజేయడమే కాకుండా వారి సమస్యలను తీర్చడానికి తన వంతుగా అందిస్తున్న సహాయాన్ని అక్కడి ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ సమ్మయ్య,చంద్రగిరి సత్యనారాయణ, బెదరకోట శ్యామ్, వంశీకృష్ణ, సుమన్, మడిపెద్ది వెంకటేష్, సుశీల్ వర్మ ,సమత, గౌతమి, సౌజన్య, వినీత్ తదితరులు పాల్గొన్నారు..

## పహల్గం ఉగ్ర దాడి తో భారతీయుల రక్తం మరిగిపోతుంది...

- **దేశ, ప్రపంచవ్యాప్తంగా ఉగ్ర మూకల దాడిని ఖండిస్తూ నిరసన బాటలో ఉన్నాయి..**
- **రాష్ట్రంలోని బిఆర్ఎస్ రజతోత్సవ సభ తో రాజకీయ పండగ చేసుకుంటుంది...**
- **మన్ కి బాత్ వీక్షించిన సందర్భంలో జిల్లా అధ్యడిక్షుడు గంగాడి కృష్ణారెడ్డి వ్యాఖ్యలు..**



**జమ్మికుంట వెలుతురు ఏప్రిల్ 27:**
జమ్మికుంట పట్టణ పరిధిలోని ఎంప్లాయిస్ కాలనీ 178 వ పోలింగ్ బూత్ లో స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఆదివారం రోజున ప్రసారమైన ప్రధాని మన్ కి బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ పహల్గాం ఉగ్ర దాడితో భారతీయుల రక్తం మరిగిపోతుందని, ఇది వాస్తవమని , దేశ ప్రజల మనసులో ఉన్న భావనను ప్రధాని మోదీ మన్ కి బాత్ సందర్భంగా తెలియజేశారని పేర్కొన్నారు. ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ దేశ, ప్రపంచవ్యాప్తంగా అనేక నిరసన కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ కు తగిన గుణపాఠం చెప్పాలని భారతీయులందరూ కోరుకుంటున్నారని , ఈ విషయంలో దేశమంతా ఒకే తాటిపై కి వచ్చిందన్నారు. గత ముఖ్యమంత్రి , బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ కు ఉగ్ర దాడిని ఖండించి, కనీసం నిరసన వ్యక్తం చేయడానికి బయటికి రాలేక పోయారని నేడు సిల్వర్ జూబ్లీ పేరిట ఆ పార్టీ చేపట్టిన వేడుకలతో రాజకీయ పండుగ సంబరాలుచేసుకోవడానికి బయటికి వచ్చారని ఆయన ఘాటుగా విమర్శించారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, కంకణాల రమాదేవి, ఇంచార్జీ ప్రవీణ్ రెడ్డి, పట్టణ సీనియర్ నాయకులు ఆకుల రాజేందర్, జీడి మల్లేష్, ఆవాల రాజిరెడ్డి, దొంతుల రాజు కుమార్, బచ్చు శివన్న, మోతె స్వామి, పల్లపు రవి, కైలాసకోటి గణేష్, ఇటుకాల స్వరూప ముకుందా సుధాకర్, కొండపర్తి ప్రవీణ్, బూరుగుపల్లి రాము, యగ్గని చందు, కేశ స్వరూప, కనుమల్ల లక్ష్మి, కొండ్రా సులోచన, గండికోట సమ్మయ్య, శ్రీవర్తి ప్రవీణ్, అఖిల్, రోషన్ తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టులతో కేంద్రం ప్రభుత్వం చర్చలు జరపాలి

- జాజుల లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 27:**
కాల్పులు విరమిస్తే తాము కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో శాంతి చర్చలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని ప్రకటించినందున కేంద్ర ప్రభుత్వం కూడా సానుకూల దృక్పథంతో ఆలోచించి వారినీ చర్చలకు పిలవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ప్రధాని నరేంద్ర మోడీకి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. మావోయిష్టుల సమస్యను శాంతి భద్రతల సమస్య పరిగణించకుండా, సామాజిక ఆర్థిక, రాజకీయ సమస్యగా పరిగణించి సానుకూల వాతావరణం కల్పించి తమ బాధ్యతగా కేంద్ర ప్రభుత్వం ఒక అడుగు ముందుకేసి మావోయిస్టులతో చర్చించి సమస్యను సానుకూలంగా పరిష్కరించాలని ఆయన కోరారు. మావోయిస్టులు కూడా భారతదేశ పౌరులేనని, సొంత బిడ్డలను చంపుకోవడం కేంద్ర ప్రభుత్వానికి తగదని ఇలాంటి సమయంలోనే ప్రధాని మోదీ విజ్ఞతతో ఆలోచించి నక్సల్స్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూడాలని ఆయన కోరారు.

## రాబోయే స్థానిక ఎన్నికల్లో యంజాల్ మున్సిపాలిటీలో బిజెపి జెండా ఎగురావేయాలి

### బోసుపల్లి ప్రతాప్ బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు



**తుర్కయంజాల్ వెలుతురు ఏప్రిల్ 27:**
భారతీయ జనతా పార్టీ తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షులు ఎలిమినేటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ సంస్థాగత ఎన్నికలపైన నిర్వహించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు బోసుపల్లి ప్రతాప్ పాల్గొని మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ జెండా ఎగర వేయాలంటే మున్సిపాలిటీ కమిటీ చాలా బలిష్టంగా ఉండాలని ఎవరైతే పార్టీకి టైం ఇచ్చి పని చేస్తారో వారికే పదవులు ఇవ్వాలని అలాంటి వారిని మున్సిపాలిటీలోని తొమ్మిది గ్రామాల నుండి ఎంపిక చేసి ఒక పటిష్టమైన కమిటీని వేయాలని ఆయన కోరారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం కార్యకర్తలందరూ సంసిద్ధులై ఉండాలని వారిని కోరారు. అనంతరం శ్రీ నరేంద్ర మోడీ గారి మన్ కీ బాత్ కార్యక్రమాన్ని రాగన్నగూడ బూత్ అధ్యక్షులు జంగయ్య గౌడ్ గారి నివాసంలో కార్యకర్తలు నాయకులతో కలిసి వారు వీక్షించారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఎస్సీమోర్చా రాష్ట్ర కోశాధికారి బచ్చిగళ్ళ రమేష్, రైతు సేవా సహకార సంఘం వైస్ చైర్మన్ జిల్లా కోశాధికారి కొత్త రామ్ రెడ్డి, సీనియర్ నాయకులు కందాడ బల్ దేవా రెడ్డి, యూసుఫ్ రెడ్డి నాయిని సంజీవరెడ్డి విశాల్ గౌడ్ దార వెంకటేష్ ఆరని నాగరాజ్ జ్ఞానేశ్వర్ సురేష్ గౌడ్ గుండా కృష్ణ సాగర్ హనుమంత్ నాయక్ తదితరులు పాల్గోన్నారు





కెసిఆర్ హయాంలో మంచి పనులు చేసి ఉంటే చెప్పుకుంటే బాగుండేది.

కెసిఆర్ పాలల్లో చేసిన పొరపాట్లను చెప్పుకొని ఉంటే బాగుండేది.

దళిత ముఖ్యమంత్రిని చేయలేని కేసీఆర్.... కనీసం ప్రతిపక్ష నేత హోదా అయిన దళితుడికి ఇవ్వచ్చు కదా?

రాష్ట్ర ఖజానాను కొల్లగొట్టి కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలు ఇవ్వట్లేదని కేసీఆర్ తప్పుడు ప్రచారం చేస్తున్నాడు.

కెసిఆర్ మంచి సూచనలు ఇస్తే సరిదిద్దుకుందామని చూసాం.

మీరు డేట్ ఫిక్స్ చేయండి అన్ని అంశాల మీద అసెంబ్లీలో చర్చిద్దాం...
కేసీఆర్ కు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సవాల్.

కెసిఆర్ పాలనలోనే కాంట్రాక్టర్లకు బకాయిలు బాకీలు ఉన్నాయి. సర్పంచులకు బాకీ అని చెప్తున్నారు సర్పంచ్ల పదవీకాలం కేసీఆర్ హయాంలోనే ఉండేది.

సర్పంచులకు బాకీ పడ్డది కేసీఆర్ హయంలోనే.

కెసిఆర్ మనసంతా విషాన్ని నింపుకొని కాంగ్రెస్ పార్టీని విలన్ గా చూపించే ప్రయత్నం కేసీఆర్ చేశాడు.

ధనిక తెలంగాణ రాష్ట్రాన్ని ఎనిమిది లక్షల కోట్ల అప్పుల రాష్ట్రంగా చేసిన కేసీఆర్... తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని విలన్ గా చూపిస్తున్నారా?

సోనియాగాంధీకి సహస్రాంగా నమస్కారం చేసిన కేసీఆర్ తెలంగాణ రాష్ట్రానికి కాంగ్రెస్ పార్టీని విలన్ గా చూపించే ప్రయత్నం చేశారు.

80 వేల పుస్తకాలను చదివిన మీ జ్ఞానాన్ని అసెంబ్లీలో చెప్తారని అనుకున్నాం.... కానీ రాలేదు పదేళ్ల పాలనలో తెలంగాణ సచివాలయానికి అసెంబ్లీకి రాకుండా దొరలాగా పరిపాలించారు.

రైతులు వరి పండిచొద్దని చెప్పి మీ ఫామ్ హౌస్ లో వరి పండించిన ఘనత మీకే చెదిరింది.

దేశంలోనే ధనిక ప్రాంతీయ పార్టీ బిఆర్ఎస్ పార్టీ.

మళ్లీ అధికారంలోకి రావడానికి కేసీఆర్ పగటి కలలు కంటున్నాడు.

కెసిఆర్ కాలంలో కాంగ్రెస్ సభలకు రాకుండా ఆటో డ్రైవర్లను, ప్రైవేటు టాక్సీ డ్రైవర్లను ఇబ్బందులు పెట్టారు ఆర్టీసీ బస్సులు అద్దెకు తీసుకొని ఇవ్వకుండా చేసింది కేసీఆర్ ఏ.

మేం ఇబ్బంది పెట్టాలనుకుంటే కెసిఆర్ సభ జరిగేదే కాదు.

ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే నైతికకు కేసిఆర్ కు లేదు భార్యాభర్తలు మాట్లాడుకున్న నాయకులు మాట్లాడుకునే అవకాశం లేకుండా ఫోన్ ట్రైపింగ్ చేసిన భార్యాభర్తల మధ్య అన్నదమ్ముల మధ్య జడ్జి జడ్జిల్లా ఫోన్లో టాప్ చేసి టాపింగ్ చేసిన వాళ్లను విదేశాల్లో ఉంచి డ్రామాలాడుతూ ప్రజాసమయం గురించి కేసీఆర్ మాట్లాడుతున్నారంటే...

రైతుబంధు కేసీఆర్ 10000 ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వం 15000 ఇస్తుంది.

యూనివర్సిటీలో భూములు ఎక్కడ అమ్మాము చూపించండి.

ఔటర్ రింగ్ రోడ్డును మీ దగ్గర వాళ్లకు లీజుకి ఇచ్చింది ఎవరు? వైన్ షాపుల టెండర్లు ముందే ఎందుకు పిలిచారు?

సన్న బియ్యం పథకం గురించి కెసిఆర్ సభలో మాట్లాడితే బాగుండేది.

కాలేశ్వరంలో లక్ష కోట్ల కుంభకోణం జరిగింది దానిమీద నివేదిక వస్తుంది విచారణ చేస్తాం.

అవినీతి కాలేశ్వరం గురించి సభలో ఎందుకు మాట్లాడలేదు?

స్థానిక సంస్థల ఎన్నికలు ఆపిమరి ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేసే ప్రయత్నం చేస్తున్నాం.

పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి.

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 27:**

# డమ డమ డప్పుల మోత మన రాజగోపాల్ రాక అంటూ దద్దరిల్లిన అభినందన సభ





**వెలుతురు న్యూస్, మునుగోడు ఏప్రిల్ 27:**
పట్టణంలోని పిఆర్ఆర్ గార్డెన్లో ఆదివారం రోజు శాసనసభ్యుల కోటాలో ఎన్నికైన సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరైన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ని సన్మానించి, అభినందనలు తెలిపారు. కొత్తగూడెం, మునుగోడు రెండు టికెట్లు సిపిఐ కి కేటాయించాలని ఆరోజు నిర్ణయం జరిగింది నన్ను సిపిఐ వాళ్ళు గెలిపించారు ఇచ్చిన మాట కోసం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ ఇచ్చింది, తెలంగాణలో ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి కాంగ్రెస్ పార్టీతో సిపిఐ పార్టీ చేతులు కలిపింది రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు విషయంలో సిపిఐ పాత్ర చాలా ఉంది కాంగ్రెస్ సిపిఐ ఏకమైతే వేరే పార్టీనే ఉండదు ఇక్కడ గతంలో టిఆర్ఎస్ రిజర్వాయర్లు కట్టింది గాని నీరు ఎక్కడి నుండి తీసుకురావాలో చెప్పలేదు ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎదుల్ల రిజర్వాయర్ నుండి శివన్న గూడెం వరకు నీరు వచ్చేలా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి మునుగోడు నియోజకవర్గం లో ప్రతి ఎకరాకు సాగునీరు అందించే బాధ్యత నాతో పాటు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పైన ఉంది హైదరాబాద్ కు ఆమడ దూరంలో ఉన్న మునుగోడు నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదు నియోజకవర్గ అభివృద్ధికి నాతోపాటు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం కలిసి పనిచేస్తాం పేదవాడి ఆకలి నింపడానికి సన్నబియ్యం పథకం ప్రజాప్రభుత్వం ప్రవేశపెట్టింది ఉత్తంకుమార్ రెడ్డి నాయకత్వంలో ప్రతి పేదవాడు కడుపునిండా అన్నం తింటున్నాడు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం 500 కి సిలిండర్ ఇస్తున్నాం అప్పుల పాలైన తెలంగాణను రేవంత్ రెడ్డి నాయకత్వంలో గాడిన పెట్టాల్సిన బాధ్యత ప్రజాప్రభుత్వం పై ఉంది అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యల పైన మాట్లాడని వ్యక్తి(కేసీఆర్) ఈ రోజు సభలు పెట్టి మాట్లాడుతున్నాడు ఉచిత కరెంటును ప్రవేశపెట్టిందే కాంగ్రెస్ పార్టీ,కాంగ్రెస్ అంటేనే కరెంటు కరెంటు అంటేనే కాంగ్రెస్, పార్టీలకతీతంగా నిజమైన లబ్ధిదారులకు, నిజమైన పేదలకు ప్రభుత్వ



పథకాలు అందేలా ఇద్దరం కృషి చేద్దాం స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసిమెలిసి పోటీ చేద్దాం మీరు మేము వేరు గాదు చొక్కా రంగు ఒక్కటే వేరు అందరి రక్తం ఒకటే పార్టీలు వేరైనా మనందరం ఒకటే పేదల అభ్యున్నతికి తోడ్పడాలి దేశము మొత్తం చెప్పుకునేలా కాంగ్రెస్ కమ్యూనిస్టు పార్టీలు కలిసి మునుగోడు నియోజకవర్గంలో పనిచేస్తాం అని అన్నారు . సభకు విచ్చేసిన సిపిఐ జాతీయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ కాంగ్రెస్ పార్టీ రెండు వాగ్దానాలు ఇచ్చింది ఒకటి రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవి ఇంకొకటి సిపిఐ పార్టీకి ఎమ్మెల్సీ, రాజగోపాల్ రెడ్డి నామినేషన్ రోజే మునుగోడుకు ఎమ్మెల్సీ అని ప్రకటించడం జరిగింది రాజగోపాల్ రెడ్డి చొరవతో జాతీయ నాయకత్వాన్ని అంగీకరింపజేసి మునుగోడు నియోజకవర్గానికి ఎమ్మెల్సీ తీసుకొచ్చారు రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి హామీ కూడా పూర్తవుతుందని పూర్తి విశ్వాసంతో ఉన్నాం, ఎమ్మెల్యే చెప్పినట్టుగానే సిపిఐ కాంగ్రెస్ పార్టీ ఐక్యంగా పనిచేస్తున్నాం రాజకీయ పార్టీల మధ్య అవగాహన కుదిరాక అవగాహన ప్రకారం ముందుకెళ్తేనే ప్రజల విశ్వసిస్తారు ఎమ్మెల్యేగా రాజగోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీగా నెల్లికంటి సత్యం ఇద్దరు కలిసి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తారు, ఆదిపత్య పోరు ఉండదు స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ఇదే ఒరవడి కొనసాగిస్తాం దేశం చాలా ప్రమాదకరమైన పరిస్థితులలో ఉంది దేశాన్ని రక్షించడం కోసం కమ్యూనిస్టులు కాంగ్రెస్ లు ఐక్యంగా ఉండాల్సిన అవసరం ఉంది రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఉంది

ఈ విషయాన్ని రాహుల్ గాంధీ గుర్తించారు జాతీయ కాంగ్రెస్ రాష్ట్ర కాంగ్రెస్ కమ్యూనిస్టులు కలిసి పనిచేయాలి రాజగోపాల్ రెడ్డి వ్యక్తిత్వం చాలా గొప్పది మునుగోడు నియోజకవర్గ సమస్యల పరిష్కారం కోసం కలిసి పని చేయాలన్నారు. ఎన్నికైన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ రాజగోపాల్ రెడ్డి సహకారంతో కాంగ్రెస్ పార్టీ శాసన మండలి సభ్యునిగా నాకు అవకాశంతో మనోధైర్యం ఇచ్చారు కచ్చితంగా సత్యానికి ఎమ్మెల్సీ రావాలి అని కోరుకున్నాన్నారు రాజగోపాల్ రెడ్డి కల్మషం లేకుండా మద్దతి ఇచ్చినందుకు అభినందనలు తెలిపుతు నియోజకవర్గ అభివృద్ధికి రాజగోపాల్ రెడ్డి అనునిత్యం శ్రమిస్తున్నారు వారితోపాటు నేను కూడా కలిసి అభివృద్ధి కోసం శ్రమిస్తాం అభివృద్ధి పక్షాన పీడిత ప్రజల పక్షాన కమ్యూనిస్టు నాయకులు ఎందరో పోటుపడ్డారు ఇద్దరం సోదరుల్లాగ కలిసికట్టుగా అభివృద్ధి కోసం పని చేస్తాం రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి వస్తే మనకు ఇంకా ధైర్యం వస్తుందన్నారు జాతీయ కాంగ్రెస్ పార్టీ రెండు హామీలు ఇచ్చింది ఒకటి రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి, మరొకటి సిపిఐ పార్టీకి ఎమ్మెల్సీ అని వివరించారు. సిపిఐ జాతీయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే పల్ల వెంకటరెడ్డి హాజరై మాట్లాడుతూ రాజగోపాల్ రెడ్డి చొరవతో జాతీయ నాయకత్వాన్ని అంగీకరింపజేసి మునుగోడు నియోజకవర్గానికి ఎమ్మెల్సీ తీసుకొచ్చారూ రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవి హామీ కూడా పూర్తవుతుందని పూర్తి విశ్వాసంతో ఉన్నారు రాజకీయ పార్టీల మధ్య అవగాహన కుదిరాక అవగాహన ప్రకారం ముందుకెళ్తేనే ప్రజల విశ్వసిస్తారు ఆదిపత్య పోరు ఉండదు స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ఇదే ఒరవడి కొనసాగిస్తాం దేశం చాలా ప్రమాదకరమైన పరిస్థితులలో ఉంది దేశాన్ని రక్షించడం కోసం కమ్యూనిస్టులు కాంగ్రెస్ లు ఐక్యంగా ఉండాల్సిన అవసరం ఉంది రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఉంది జాతీయ కాంగ్రెస్ రాష్ట్ర కాంగ్రెస్ కమ్యూనిస్టులు కలిసి పనిచేయాలి రాజగోపాల్ రెడ్డి వ్యక్తిత్వం చాలా గొప్పది మునుగోడు నియోజకవర్గ సమస్యల పరిష్కారం కోసం కలిసి పని చేద్దాం అన్నారు. డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి ఈ సభలో పాల్గొని మాట్లాడుతూ సిపిఐ జాతీయ నాయకత్వం రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి వచ్చేలా ఒప్పించాలని కోరుతున్నా, 2004 లో కాంగ్రెస్ మద్దతుతో మునుగోడు ఎమ్మెల్యేగా పల్లా వెంకటరెడ్డి గెలిచారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ మద్దతుతో నెల్లికంటి సత్యం ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు .





**ఆదివారం రోజున అమావాస్య సందర్భంగా ఓంకారేశ్వర స్వామికి పంచామృతాలతో అభిషేకం చేయబడినది అలాగే రుద్ర హెూమాలు నిర్వహించడం జరిగినది మధ్యాహ్నం 1 గంటలకు అన్న ప్రసాదం అన్నదాన కార్యక్రమం జరుగుచున్నది ఈ యొక్క అన్నదాన కార్యక్రమం తుళ్ళ, మాధవి ప్రభాకర్ గౌడ్ నిర్వహించడం జరుగుతున్నది**

తూర్కయంజాల్ వెలుతురు ఏప్రిల్ 27:

## ఇక మీరు ఫార్మ్ హౌస్ కు వెళ్లి విశ్రాంతి తీసుకోండి

- కేసీఆర్ వ్యాఖ్యలపై రాజాసింగ్ స్పందన

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 27:**
బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎల్కతుర్తిలో జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ సభలో చేసిన వ్యాఖ్యలపై గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజా సింగ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్ రజతోత్సవాల సందర్భంగా కాంగ్రెస్, బీజేపీలపై కేసీఆర్ చేసిన విమర్శలను రాజా సింగ్ తప్పుబట్టారు. కేసీఆర్ చెప్పినవన్నీ పచ్చి అబద్ధాలని ఆయన కొట్టిపారేశారు. గతంలో ప్రధాని నరేంద్ర మోదీని దేవుడంటూ ఆకాశానికెత్తిన కేసీఆర్, ఇప్పుడు నిధుల విషయంలో విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందని రాజా సింగ్ అన్నారు. “అప్పుడు మోదీ దేవుడు.. మరి నిధులు ఎందుకు అడగలేదు? భయపడ్డారా?” అంటూ ఆయన ప్రశ్నించారు. అసెంబ్లీలో తాను నిధుల గురించి ప్రశ్నించినప్పుడు కూడా కేసీఆర్ తప్పుడు సమాధానాలు ఇచ్చారని రాజా సింగ్ గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి పది లక్షల కోట్ల రూపాయల నిధులు అందించిందని రాజా సింగ్ స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం అందించిన చేయూతే కారణమని ఆయన పేర్కొన్నారు. కేసీఆర్ పాలనలో రాష్ట్రం పూర్తిగా అప్పుల ఊబిలో కూరుకుపోయిందని, ‘అప్పుల తెలంగాణ’గా, ‘మత్తు తెలంగాణ’గా మార్చారని తీవ్రంగా ఆరోపించారు. రాష్ట్రంలో యువత పెద్ద ఎత్తున మద్యానికి బానిసలు కావడానికి కేసీఆర్ ప్రభుత్వ విధానాలే కారణమని ఆయన దుయ్యబట్టారు. ప్రజలు కూడా కేసీఆర్ పాలనను చూశారని, డబుల్ ఇంజన్ సర్కార్ (కేంద్రంలో, రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం) వస్తేనే తెలంగాణ నిజమైన అభివృద్ధి సాధిస్తుందని విశ్వసిస్తున్నారని రాజా సింగ్ అభిప్రాయపడ్డారు. అయితే, గత ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రాకపోవడానికి తమ పార్టీలోని కొందరు నేతల వైఖరే కారణమని పరోక్షంగా వ్యాఖ్యానించారు. త్వరలోనే పార్టీకి కొత్త అధ్యక్షుడు వస్తారని, ఆయన నాయకత్వంలో ప్రజల్లోకి బలంగా వెళతామని ధీమా వ్యక్తం చేశారు. ఇకపై బీఆర్ఎస్ అధికారంలోకి రావడం అనేది కేసీఆర్ మరిచిపోవాలని రాజా సింగ్ అన్నారు. “మీ ప్రభుత్వం మళ్లీ వస్తుందనే భ్రమ వీడండి. మీరు ఫార్మ్ హౌస్‌కు వెళ్లి విశ్రాంతి తీసుకోండి” అంటూ కేసీఆర్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు.



# పోడగొట్టుకున్న చోటనే వెతుక్కోవాలి..

త్యాగాలతోనే మన తెలంగాణ ప్రస్థానం ప్రారంభమైంది. అది ఫలించి సొంత రాష్ట్ర కల కూడా నెరవేరింది. చీకట్లను పారదోలడానిక ప్రజల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడానికి ఒక మాట చెప్పాను. ఉద్యమం నుంచి వెనక్కి మళ్లితే, ఉద్యమ జెండాను దించితే రాళ్లతో కొట్టి చంపాండని అని చెప్పి ఉద్యమాన్ని ప్రారంభించాను. ఆ తనదనంతరం జరిగిన పంచాయతీ ఎన్నికల్లో, సిద్ధిపేట ఉప ఎన్నికల్లో ప్రజలు ప్రాణం పోసి ఊపిరిలూదితే అద్భుతంగా ఉద్యమం పురోగమించింది. 60 ఏండ్ల సమైక్య పాలనలో ఎంతో వేదన, హింస, అణిచివేత చూశాం.. అందరికీ బాగా తెలుసు. గోదావరి, కృష్ణా నీళ్లు దక్కకుండా తరలిపోతే తల్లి చనుబాలకు నోచని పిల్లలాగా తెలంగాణ బిడ్డలు రోదించారు. కురువు, కాటకాలకు గురయ్యారు. పాములు, తేళ్లు కుట్టి అనాథాల్లాగా చనిపోయారు అని కేసీఆర్ తెలిపారు.

ఇవాళ నయకవంచక కాంగ్రెస్ ప్రభుత్వ అన్నిరంగాల్లో ఫెయిల్ అయ్యిందని బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు విమర్శించారు. ఎల్కతుర్తిలో జరిగిన బీఆర్ఎస్ భారీ బహిరంగ సభలో రేవంత్ సర్కారు తీరుపై నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఇవాళ కాంగ్రెస్ నయవంచక ప్రభుత్వం సంక్షేమంలో ఫెయిల్. మంచినీళ్లు ఇవ్వడంలో ఫెయిల్. సాగుకు నీరివ్వడంలో ఫెయిల్. కరెంటు సరఫరాలో ఫెయిల్. రైతుబంధు ఇవ్వడంలో ఫెయిల్. విత్తనాలు, ఎరువుల సరఫరాలో ఫెయిల్. ధాన్యం కొనుగోళ్లలో ఫెయిల్. పల్లెలు, పట్టణాల అభివృద్ధిలో ఫెయిల్. భూముల ధరలు పెంచడంలో ఫెయిల్. మరి దేంట్లో పాస్ అయ్యారు? ఎటుపడితే అటు ఒర్రుడు.. దేవుండ్లపై ఒట్లుపెట్టుడు.. అబద్ధపు వాగ్దానాలు చేసుడు.. 20-30శాతం కమీషన్లు తీసుకునుడు.. సంచులు నింపుడు.. సంచులు మోసుడు అంతేనా? ఈ మాట కరెక్టేనా? అన్నింట్లో ఈ ప్రభుత్వం ఫెయిల్ అయ్యిందా? అంటే.. ఫెయిల్ అంటూ జనాలు నినదించారు. 20-30శాతం కమీషన్ల మాట నేను అంటలేను. ఎవరు అన్నరు.. స్వయంగా ఆర్థికశాఖ మంత్రి చాంబర్‌కు వెళ్లి 200 మంది కాంట్రాక్టర్లు పోయి లొల్లిపెట్టి.. మమ్మల్ని 20-30శాతం కమీషన్లు అడుగుతున్నరు.. ఇదేం అన్యాయం అని చెప్పి అడిగిన మాటనే నేను చెబుతున్న'న్నారు.

'మాజీ సర్పంచులు పని చేశాం బిల్లులు ఇవ్వమంటే వాళ్లను గోసపుచ్చుకుంటున్నరు. వాళ్లేం పాపం చేశారు? ఘోరం ఈ అందానికి ఏం మాట్లాడుతరు.. కేసీఆర్ నువ్వు రా అసెంబ్లీకి అంటున్నరు. దేనికి రావాలి మీ ముచ్చట్లు వినడానికా? పిల్లలు అడిగితే మీరు జవాబు చెప్తలేరు. ఉన్నది ఉన్నట్లు నిలబెడితే ఆ ఆర్థికమంత్రి అసెంబ్లీలో నిలబడి.. భుజాలు తడుముకుంటున్నడు. నీకెందుకయ్యా బాధా? నువ్వు తీసుకుంటెనే నీకు బాధ ఉండాలి కదా? లేచి పెద్ద లొల్లి పెడుతున్నడు అసెంబ్లీలో. ఈ విధంగా చాలా గందరగోళంగా, అవివేకంతో, అజ్ఞానంతో అడ్డగోలు మాటలు చెప్పారు. దాంతో మనం కూడ గోల్‌మాల్ అయిపోయాం. తీర్థం పోదాం తిమ్మక్క అంటే.. వాగు గుళ్లే.. మనం సల్లే.. ఇవాళ ప్రజలను ఆ గతికి తీసుకువచ్చారు. మరి ప్రజలు కూడా ఆలోచన చేయాలి ఆవేశం కాదు. గాడిదలకు గడ్డేసి.. బర్లకు పాలు పిండితే వస్తయా? మరి ఏం చేయాలో ఆలోచించాలి. ఓ తమ్ముడు అన్నడు హైదరాబాద్‌లో ఆయన ఇళ్లు కూలగొడితే.. కేసీఆర్ అన్న యాడున్నవ్ నువ్వు రావాలి.. కత్తి వాడితో చేతిలో పెట్టి యుద్ధం నన్ను చేయమనవడితివి అంతేనా? దీన్ని కూడా ప్రజలు విచారించాలి. మీకు అర్థం కావాలనే ఇది చెబుతున్న. పోడగొట్టుకున్న కాడనే వెతుక్కోవాలి. మీ వెంట బీఆర్ఎస్ ఉంటది.. కేసీఆర్ ఉంటడు. వందశాతం మళ్లీ తెలంగాణలో విజయం సాధించాలి.. గులాబీ జెండా ఎగురవేయాలి.. అద్భుతమైన తెలంగాణను సాధించాలి' అని పిలుపునిచ్చారు కేసీఆర్.

**ఛత్తీస్‌గఢ్ అడవుల్లో చేపట్టిన ఆపరేషన్ కగార్‌ను వెంటనే ఆపేసి.. నక్సలైట్లతో చర్చలు జరపాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ డిమాండ్ చేశారు. మిలటరీ ఉందని చెప్పి యువకులను, గిరిజనులను ఊచకోత కోయడం సరికాదన్నారు కేసీఆర్.**

ఎల్కతుర్తి బీఆర్ఎస్ సభలో కేసీఆర్ మాట్లాడుతూ.. ఇక బీజేపీ కథ.. 11 ఏండ్లు అయే రాజ్యం చేయబట్టి.. తెలంగాణకు 11 రూపాయాలు ఇచ్చిండ్రా.. వట్టిదే బొబ్బ.. భభ్రాజమానం భజగోవిందం.. శుష్కప్రియాలు శూన్యహస్తాలు తప్ప.. ఏం ఇవ్వలేదు. దేశ వ్యాప్తంగా 157 మెడికల్ కాలేజీలు పెడితే ఒక్కటి కూడా తెలంగాణకు ఇవ్వలేదు. ఒక్క ప్రాజెక్టుకు కూడా జాతీయ హోదా ఇవ్వలేదు. ఏం ఇవ్వకుండా ఉల్టా మనవే ఖమ్మంలో ఏడు మండలాలు గుంజుకున్నరు. సీలేరు ప్రాజెక్టు గుంజుకున్నరు. ప్రత్యేక రాష్ట్రం వచ్చిందని తెలంగాణోళ్లు సంతోషపడితే.. తల్లిని చంపి బిడ్డను బతికించిండ్రు అని నరేంద్ర మోదీ మాట్లాడుతడు. ఒక్కసారి కాదు.. ఎన్నోసార్లు అంటడు అని కేసీఆర్ మండిపడ్డారు. బీజేపీ అంటే ఒకటి జ్ఞాపకం వచ్చింది.. ఇవాళ కేంద్ర ప్రభుత్వం కగార్ అనే ఆపరేషన్ పేరు మీద ఛత్తీస్‌గఢ్ యువకులను గిరిజనులను ఊచకోత కోస్తున్నరు.. ధర్మం కాదు అది. ఇవాళ ఏమవుతున్నది.. ఇవాళ ప్రభుత్వం దగ్గరకు వచ్చి చర్చలు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని నక్సలైట్లు ప్రతిపాదన పెడుతున్నరు. ఈ సందర్భంగా నేను కోరుతున్నా.. కేంద్ర ప్రభుత్వాన్ని. బలమున్నది అని సంపుకుంట పోవుడు కాదు.. అది ప్రజాస్వామ్యం కాదు.. ఆపరేషన్ కగార్‌ను వెంటనే ఆపేయండి. నక్సలైట్లను పిలిచి డెమోక్రాటిక్ స్పేస్ ఇచ్చి చర్చలు జరపండి. వాళ్లు ఏం మాట్లాడుతారో చూడండి. అది కూడా నల్లనా తెల్లనా దేశం ముందుకు రాని. కానీ అట్ల కాదు మొత్తం ఏరిపారేస్తాం.. కోసిపారేస్తాం.. నరికిపారేస్తాం అంటే.. మిలటరీ మీ దగ్గరున్నది కొడుతరు. కానీ ప్రజాస్వామ్యం అనిపించుకోదు. ఈ మాట మీద ఢిల్లీకి ఉత్తరం పంపిద్దాం.. మీ అందరి చప్పట్లతో కేంద్రానికి పంపుదాం అని కేసీఆర్ పేర్కొన్నారు.

**కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైడ్రాపై బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పేదల ఇండ్లను కూలగొడుతున్న బుల్డోజర్లపై మౌనంగా ఉందామా..? అని కేసీఆర్ ప్రశ్నించారు.**

ఎల్కతుర్తి బీఆర్ఎస్ మీటింగ్‌లో కేసీఆర్ ప్రసంగిస్తూ.. పేదలు తెలిసీ తెలియక ప్రభుత్వ జాగల్లో గుడిసెలు వేసుకుంటారు. వరంగల్, హైదరాబాద్‌తో సహా రాష్ట్ర వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో లక్షలాది మందికి పట్టాలిచ్చాం. బుల్డోజర్లు పెట్టి, జేసీబీలు పెట్టి మేం చెరువుల్లో పూడికలు తీస్తే వీళ్లేమో హైడ్రా అని, వాని బొందా అని పెట్టి పేదల ఇండ్లు కూలగొడుతున్నరు. ఆనాడు చెరువుల పూడికలు తీసిన బుల్డోజర్లు ఇవాళ పేదల ఇండ్లు కూలగొడుతున్నాయి. ఇవన్నీ మనం చూస్తున్నాం. చూసి మౌనంగా ఉందామా..? కొట్లాడుదామా..? ఏం చేద్దామనే ఆలోచించాల్సిన సమయం వచ్చింది అని కేసీఆర్ అన్నారు.

దేశంలోనే రాష్ట్రాన్ని నంబర్ వన్ స్థాయిలో నిలబెడితే ఇవాళ 15వ స్థానానికి కాంగ్రెసోళ్లు తీసుకుపోయారు. నా కళ్ల ముందే ఇంత మోసం చేస్తారని అనుకోలేదు.. బాధ కలుగుతుంది.. ముందుకు పోవాల్సిన తెలంగాణ వెనక్కి పోతుంది. దీనికి కారణం కాంగ్రెస్ దుర్మార్గులది. మాకు ఏడాదైనా టైమ్ ఇవ్వారా అంటరు అని నోరు తెరవలేదు. బయటకు రాలేదు. కృష్ణా జలాల మీద నల్లగొండలో పోయి గర్జన చేసి వచ్చాను. ఇక ఎక్కడ బయటకు రాలేదు.. మాట్లాడలేదు. కానీ ఏడాదిన్నర అయిపోయింది పువ్వు పుట్టంగానే పరిమళిస్తది అన్నట్టు ప్రభుత్వం కథ తెల్వదా.. వీళ్లకు టైం ఎక్కడిది.. ఇక ఉన్నది రెండున్నరేండ్లు.. అందుకోసం ప్రజానీకం ఆలోచన చేయాలి. దీనికి పరిష్కారం ఏందో కనుక్కోవాలి. ఆవేశంతో కాకుండా మేధావితనంతో పని చేయాలి. ముళ్లను ముళ్లతోనే తీయాలి. పొగోట్టుకున్నతోనే వెతకాలి.. ఎక్కడ జారిపోయిందో అక్కడే పట్టుకోవాలి.. ఆ నైపుణ్యం రావాలి అని కేసీఆర్ అన్నారు. ఇవాళ భూముల ధరలు పడిపోయాయి. ఆలోచన చేయాలి మీరందరూ.. రాజ్యం నడప చేతగాక రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళా తీశారు. అన్ని రంగాల్లో ఫెయిలయ్యారు. బీఆర్ఎస్ హయాంలోనే గౌరెల్లి ప్రాజెక్టు 90 శాతం పూర్తయింది.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తట్టెడు మన్ను తీయలేదు. పాలమూరు పథకం 80 శాతం పూర్తయింది.. మిగతా పనులు ఎందుకు పూర్తి చేయట్లేదు. కేసీఆర్ కిట్ పెట్టినం.. కోటీశ్వరుల కోసం కాదు.. పేద ప్రజల కోసం పెట్టినం. ఆడపిల్లను కంటే 13 వేలు, మగపిల్లాడిని కంటే 12 వేలు ఇచ్చాం. అమ్మ ఒడి వాహనాలు పెట్టి ప్రసవాలు చేయించి.. మళ్లీ ఇంటికాడ దించినం. దాన్ని బంద్ చేస్తారా.. ముఖ్యమంత్రిగా పని చేసేటోళ్లకు గాంభీర్యం ఉండాలి. ధైర్యం ఉండాలి.. రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు ఆరోగ్య శ్రీ తీసుకొచ్చిండు.. నేను సీఎం అయ్యాక ఆ పథకం గురించి అడిగితే ప్రజలకు లాభం అయితదని అధికారులు చెప్పితే దాన్ని కొనసాగించాలని చెప్పాను. అక్కడ చెప్పడం కాదు.. అసెంబ్లీలో కూడా ప్రకటించాను.. ఇది మా స్కీం కాదు.. కాంగ్రెస్ స్కీం అని చెప్పి కొనసాగించాను. కానీ వీళ్లు కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తారట అని కేసీఆర్ ధ్వజమెత్తారు.

తెలంగాణ రాష్ట్ర పోలీసులకు గులాబీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. బీఆర్ఎస్ శ్రేణులపై అక్రమంగా కేసులు పెడుతుండడంపై తీవ్రస్థాయిలో స్పందించారు. వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరిగిన బీఆర్ఎస్ బహిరంగ సభలో కేసీఆర్ పాల్గొని మాట్లాడారు. 'ఇవాళ వీళ్లు (కాంగ్రెస్) కేసీఆర్ ఆనవాళ్లు.. కేసీఆర్ ముచ్చట లేకుంట చేస్తం అంటున్నరు. చేయగలుగుతరా? ఇవాళ సభ పెట్టుకుంటే ఎన్ని అడ్డంకులు దానికి.. ప్రైవేటు స్కూల్స్ బస్సులు ఇస్తే.. వాళ్లకు నోటీసులు ఇవ్వడం.. అడుగడుగునా ఆర్టీఏ అధికారులను, పోలీసులను పెట్టి ట్రాఫిక్‌లను జామ్ చేయడం.. ఇప్పుడు సభకు రావాల్సిన లక్ష, లక్షాయాభైవేల మంది బయటనే ఆగిపోయారు. హన్మకొండ, హుజూరాబాద్, సిద్ధిపేట వైపు మూడురోడ్లపై ట్రాఫిక్ జామ్‌లు ఉన్నయ్. నేను నాయకులను అడిగితే.. రానివ్వడం లేదు ఇబ్బందిపెడుతున్నరు.. లారీలను తీసుకువచ్చి అడ్డం పెడితే ఆగిపోయారని చెప్పారు' అన్నారు.



' నేను అరగంట తర్వాత మాట్లాడుతామంటే.. మనోళ్లు దూరం పోవాలి.. రానోళ్లు ఎట్లైనా అందరు.. మనం మాట్లాడి సభ ముగించాలని చెబితే వేదికపై వచ్చాను. ఇన్ని అడ్డంకులు సృష్టిస్తారా? ఇంత కడుపు ఉబ్బా..? బీఆర్ఎస్ సభలను ఆపుతరా? ఈ ప్రభంజనాన్ని ఎవడు ఆపుతడు ? ఆగబడితే ఆగుతుందా? నేను ఒక్కమాట పోలీసు మిత్రులకు మనవి చేస్తున్నా. ప్రజాస్వామ్యంలో ప్రజలకు అడిగే హక్కు ఉంటుంది. ఈ అడిగే హక్కు ఉంటుంది. బీఆర్ఎస్‌కు సోషల్ మీడియాలో వారియర్స్ ఉన్నారు. వారు బ్రహ్మాండంగా పని చేస్తూ ప్రజల తరఫున అన్యాయం జరుగుతుంటే ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు.. మద్దతుగా నిలబడుతున్నరు. వాళ్లపై కేసులు పెడుతున్నరు. పోలీసులను నేను అడుగుతున్నా.. మీరెందుకు దుముకులాడుతున్నరు? మీకు ఏం అక్కరొచ్చింది?' అంటూ ప్రశ్నించారు.

మళ్లీ వచ్చేది బీఆర్ఎస్సే..

'నేను ఒక్కటే చెబుతున్న మీకు.. ఇవాళ రాత్రి పోయి మీ డైరీల్లో రాసుకోండి ఇవాళ తెలంగాణ చెలరేగిన పరిస్థితికి. మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే. దాన్ని ఎవడూ ఆపలేరు. అది ఎవడి తరం కాదు.. ఎవడి వశం కాదు. మీకు తెల్వదా? పోలీసు ఉద్యోగాలు చేస్తున్న మీరు చదువుకోలేదా? మీకు విజ్ఞానం ఉంది కదా? వీళ్లు దొంగ వాగ్ధానాలు చేయలేదా? ప్రజలను మోసం చేయలేదా? ప్రజాస్వామ్యంలో ప్రజలకు అడిగే హక్కు లేదా? మీరెందుకు కేసులు ఎందుకు పెడుతున్నరు? మీరెందుకు రేపు బలవుతరు? మీకు రాజకీయాలెందుకు? మీ డ్యూటీ మీరు చేసుకోండి. బీఆర్ఎస్ ఎప్పుడూ శాసనాన్ని, చట్టాలను ఉల్లంఘించం. నేను ఒక్క మాట మళ్లీ చెబుతున్నా.. బీఆర్ఎస్ శ్రేణులపై ఎక్కడ అన్యాయంగా కేసులు పెట్టినా.. బీఆర్ఎస్‌కు లీగల్ సెల్ వీరులున్నరు. మీరు భయపడాల్సిన అవసరం లేదు. న్యాయస్థానాలు ఉన్నయ్ అక్కడ పోరాటం చేద్దాం. మీకు అండగా కేసీఆర్, బీఆర్ఎస్ ఉంటది. ఇక్కడికేలి నేను కూడా ఊరుకోను. నేను బయలుదేరుతా? యాందాకైనా మంచిదే. ఎవనెవని సంగతేందో.. ఎవడి లెక్కందో అన్నీ లెక్కలు తీద్దాం. ఈ రకంగా మనం ముందుకు వెళ్లాలి' అని బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.

**తెలంగాణ ఆర్థిక పరిస్థితి దెబ్బతినడం, అన్నదాతలను ఇబ్బంది పెట్టడం చూస్తుంటే.. నాకు బాధేస్తుందని బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎల్కతుర్తిలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభలో కేసీఆర్ ఆవేదనతో మాట్లాడారు.**

అవివేకం, అజ్ఞానం వల్ల పరిపాలన చేయడం రాక ఆర్థిక పరిస్థితిని దెబ్బతీశారు. సర్వనాశనం చేశారు. ఆర్థిక పరిస్థితి ఎంత మంచిగా ఉండే.. కష్టపడి నోరు కట్టుకుని ఏడాదికి 15 వేల కోట్ల ఆదాయం పెంచాం. తెలంగాణను ఎట్ల తయారు చేశాం. ఇవాళ ఒక్క మాట ఆలోచించాలి. నా మనసు బాధ అయితుంది. ఇబ్బంది అవుతుంది.. తెలంగాణ నా కళ్ల ముందు ఇలా కావడం నాకు దుఃఖం కలిగిస్తుంది.. ఆవేదనతో చెబుతున్నా.. ఒక్క మాట ఆలోచన చేయండి.. బీఆర్ఎస్ హయాంలో భూముల ధరలు ఎలా ఉండే..? ఆనాడు కొనేటోళ్లు ఎక్కువ ఉండిరి.. అమ్మేటోల్లు తక్కువ ఉండిరి. ఇవాళ ఆపతికి అమ్ముదామంటే కొనేటోడు లేడు. భూముల ధరలు ఎక్కడికి పోయాయి. రైతులు కోటీశ్వరులమనే ధైర్యంతో ఉండే. ఒక్క ఏడాదిలోనే ఇంత గల్లంతు అయితదా..? కేసీఆర్ పక్కకు పోగానే ఇంత ఆగమైతదా.. అని కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.

ఇంకో మాట అడుగుతున్నా.. సమైక్య రాష్ట్రంలో కరెంట్ బాధలు పడ్డాం. సీఎం అయ్యాక ఏడాదిన్నరలో చక్కగా చేసి 24 గంటల కరెంట్ ఇచ్చాం.. రెప్పపాటు కూడా కరెంట్ పోలేదు. కేసీఆర్ ఇచ్చిన కరెంట్ మీకు ఎందుకు ఇవ్వడం చేత కావడం లేదు. మళ్లీ ప్రజల గోస ఎందుకు పుచ్చుకుంటున్నారు. ఏం దౌర్భాగ్యం ఇది.. ఎటువంటి శని మనం నెత్తి మీద పెట్టుకున్నాం. మిషన్ భగీరథపై అసెంబ్లీలో నిలబడి నేను ఛాలెంజ్ చేశాను. ఐదేండ్లలో ప్రతి ఇంట్లో నల్లా పెట్టి నీళ్లు ఇవ్వకపోతే మళ్లీ ఎలక్షన్లలో నిలబడం.. ఓట్లు అడగడం అని చెప్పినం. ఇది దమ్మున్నోడే చెప్పాలి.. చేసి చూపించాం. కృష్ణా, గోదావరి నీళ్లు మీ ఇంటి ముందర దుంకించినం.. ఇప్పుడు మంచినీళ్లు కూడా ఇవ్వడం చేతనైత లేదు. కరెంట్ పోతది.. మంచినీళ్లు రావు.. వడ్లు కొనే దిక్కు లేదు. దళారీ, దోపిడీ వ్యవస్థకు రైతాంగం గురవుతుంది. 2104కు ముందు పరిస్థితిలు వస్తున్నాయి.. ఇది కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత కాదా..? అని కేసీఆర్ ప్రశ్నించారు.

**కాంగ్రెస్ పార్టీని నమ్మి తెలంగాణ ప్రజలు మోసపోయారని బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ధ్వజమెత్తారు. మంచిగున్న తెలంగాణను ఆగం పట్టించారని కేసీఆర్ మండిపడ్డారు. మొగోడు అని మొలక అలికేందుకు పిలిస్తే.. ఎలుక పిల్లను చూసి ఎల్లెలకల పడ్డడట.. అని కేసీఆర్ విమర్శించారు.**

బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభలో కేసీఆర్ ప్రసంగిస్తూ.. చాలా సిపాయిలం.. మా అంతా సియిపాలు లేరంటే నమ్మి బోల్తా పడ్డాం.. గల్లంతు అయ్యాం.. ఒక ఊరిలో నాట్లు వేసే టైమ్ వస్తే వడ్లు అలులకుతున్నడు ఓ రైతు. మొలకకు అలుకుడు చేస్తం కదా.. తుకాలు పోయమా..? పెద్ద మొగోడు అని ఒకర్ని పిలిచిండ్రట. మొగోడు అని మొలక అలికేందుకు పిలిస్తే.. ఎలుక పిల్లను చూసి ఎల్లెలకల పడ్డట. ఇక మా అంత సిపాయిలు లేరు.. మేం తెచ్చే ఇస్తాం.. ఆరు చందమామలు.. ఏడు సూర్యుళ్లు పెడుతాం అని నమ్మబలికి ప్రజలను దగా చేసి, మంచిగున్న తెలంగాణను ఆగం పట్టించి ఓట్లు వేయించుకుని ప్రజలను మోసం, దగా చేశారు. ఈ మాట వాస్తవం. ఇవాళ మమ్మల్ని నమ్ముతలేరు.. అప్పు పుడుతలేదని మాట్లాడుతుండ్రు. ఎక్కడికెళ్లి తెచ్చి చేయాలని అంటున్నరు. అపారమైన అనుభవం ఉందని అప్పుడు అన్నరు.. ఇప్పుడేమో ఎల్లెలకల పడుతుండ్రు. నా ప్రసంగం టీవీల్లో వినే కోట్లాను కోట్ల మందికి విన్నవిస్తున్నా.. ఇంత మోసం ఉంటదా.. ఇంత దగా ఉంటదా.. ఎంత వరకు ఇది కరెక్ట్.. తెలంగాణను ఇప్పుడు బొందల పడగొట్టిండ్రు.. ఎంత ఘోరమైన ఫలితం చూస్తున్నాం అని కేసీఆర్ పేర్కొన్నారు.

రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్, కంటి వెలుగు కార్యక్రమాలను నన్ను ఎవరూ అడుగలేదని.. మన ప్రజలను మనమే బాగు చేసుకోవాలని ఆ పథకాలను అమలు చేశామని బీఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖరరావు స్పష్టం చేశారు. ఎల్కతుర్తిలో జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా, ఎల్లంపల్లి, మిడ్‌మానేరు ప్రాజెక్టులను ఆగమేఘాలపై పని చేసి పనులన్నీ పూర్తి చేయించాం. పాలమూరు జిల్లాలోనే పది లక్షల ఎకరాలకు సాగునీరు ఇచ్చుకున్నాం. బ్రహ్మాండమైనటువంటి ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి చేసుకున్నాం. మూడున్నర లక్షల టన్నుల వడ్లు పండించే స్థాయికి తెలంగాణను తీసుకొని పోయాం. వరంగల్ గడ్డ కోసం పెండింగ్‌లో ఉన్న దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేసి ఈ గడ్డకు నీరు తెచ్చుకున్నాం. మూడేళ్లలో కాళేశ్వరం ప్రాజెక్టు కట్టుకున్నాం. వాగులు, వంకలపై చెక్‌డ్యామ్‌లు కట్టుకున్నాం. మిషన్ కాకతీయ పేరుతో చెరువుల పూడికలు తీసుకున్నాం. ఒక అద్భుతమైన తెలంగాణను తయారు చేసుకున్నాం. పడావు భూములన్నీ పంట పొలాలుగా మార్చుకున్నాం. ఆ నాడు బీఆర్ఎస్ పాలనలో చెరువుల నిండా జలరాశులు.. రైతుల కళ్లాల నిండా ధాన్య రాశులతో బ్రహ్మాండంగా తెలంగాణ అద్భుతంగా పురోగమించిన విషయం మీకు తెలుసు'న్నారు.

పంజాబ్‌ని తలదన్నేలా..

'పంజాబ్‌ను తలదన్నేలా పంటలు పండించిన విషయం మీ అందరికీ తెలుసు. రైతు కష్టం ఏంటో నాకు తెలుసు. నేను స్వయంగా రైతును. కావున రైతాంగాన్ని కడుపులో పెట్టుకొని చూసుకున్నాం. మీ అందరికీ ఒక మాట చెబుతున్నా.. ఈ దేశంలో షేర్షా సూరీ అనే ఒక రాజు ఉండే.. ఆయన కాలంలోనే రెవెన్యూ సంస్కరణలు తెచ్చారు. చరిత్ర పొడుగుతా చూస్తే.. షేర్షా సూరీ నుంచి స్వతంత్ర భారతం వచ్చిన తర్వాత ప్రజాస్వామ్య ప్రభుత్వాలు కూడా.. రైతుల వద్ద రకరకాల శిస్తులు వసూలు చేశాయి. రైతుల వద్ద డబ్బులు వసూలు చేశారు. తహసీల్ రకాలు వసూలు చేశారు. నీటి తీరువాలు వసూలు చేశారు కానీ.. రైతును చూడాలని ఎవరూ అనుకోలేదు. భారతదేశంలోనే ఎక్కడా లేనివిధంగా.. నన్ను ఎవరూ ఆడగలేదు. ఎన్నికల్లో చెప్పలేదు. నాకు నేనుగా ఆలోచించి.. ప్రభుత్వమే ఆలోచించి రైతుబంధు పథకాన్ని తీసుకువచ్చాం. చాలా బ్రహ్మాండంగా రైతుబంధు పథకాన్ని అమలు చేశాం. రైతాంగానికి ఎటువంటి కరెంటు ఇచ్చాం? ఎంత అద్భుతమైన కరెంటును ఇచ్చాం? ఆంధ్ర వలసవాద ముఖ్యమంత్రులు ఏం మాటలు మాట్లాడారు? తెలంగాణ వస్తే కారు చీకట్లు అయితయ్.. మీకు కరెంట్ రాదు.. మీకు పంటలు పండియ్యరాదు అని చెబితే.. వాళ్ల నోర్లు మూయించేలా నాణ్యమైన కరెంటును 24గంటలు సరఫరా చేశాం' అని గుర్తు చేశారు కేసీఆర్.

పొలాల కాడ బోర్లు దుంకినయ్..

'రైతులు ఇంట్ల కూసుంటే.. పొలాల కాడ బోర్లు దుంకినయ్. మీరంతా కండ్లారా చూశారు. నాకంటే ఈ విషయం మీకే ఎక్కువ తెలుసు. రెండెకరాలు.. మూడెకరాలున్న రైతులకు ఏముంటది ఆదాయం? బీఆర్ఎస్ రాక ముందు వారి చనిపోతే పట్టించుకున్న నాథుడు లేడు. బీఆర్ఎస్ వచ్చాక రైతుబీమా ఇచ్చి.. ఎనిమిదిరోజుల్లోనే కుటుంబాలకు బీమా అందేలా చర్యలు తీసుకున్నాం. బీఆర్ఎస్ ఉన్నప్పుడు రైతుబంధు డబ్బులు ఎంత మంచిగ వచ్చేది? చినుకులు పడుతుంటే.. చకాచకా వచ్చి బ్యాంకుల్లో డబ్బులు పడి రైతుల సెల్‌ఫోన్లు మోగుతుండే. ఆవిధంగా కడుపులో చల్లకదలకుండా రైతాంగానికి రైతుబంధు అమలు చేసుకున్నాం. రకరకాల వ్యక్తులు రకరకాల మాటలు మాట్లాడారు. జై కిసాన్.. జై జవాన్ అన్నరు తప్ప.. వాళ్ల సంక్షేమం ఏ ప్రభుత్వం చూడలేదు' అన్నారు.

ప్రజల అవసరాలు తీర్చాం..

'అదేవిధంగా రైతులు ధాన్యం పండితే.. వందల కోట్లు ప్రభుత్వానికి నష్టం వచ్చినా.. ఏ ధాన్యం కొన్నమో.. వడ్లు కొంటే మూడునాలుగు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో జమ చేశామో అవన్నీ యావత్ తెలంగాణ ప్రభుత్వానికి తెలుసు. 7500 కొనుగోలు కేంద్రాలు పెట్టి ధాన్యం ఎట్ల కొన్నమో మీకు తెలుసు. ఎన్నో పనులు చేశాం. మిషన్ భగీరథ ఎన్నికల ప్రణాళికలో చెప్పలేదు. ఇంటింటా నల్లా పెట్టి ప్రజలకు మంచినీరు అందించడం జరిగింది. రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్, కంటి వెలుగు కార్యక్రమాలను నన్ను ఎవరూ అడుగలేదు. మా అంతల మీమే మన రాష్ట్రం.. మన ప్రజలని.. వారిని బాగు చేసుకోవాలని పథకాలు అమలు చేశాం. చెరువుల్లో చేపలు పెంచాలని నన్ను ఎవరు అడిగారు ? వారికి వృత్తి పని దొరకాలని, మత్స్యకారులను ప్రోత్సహించాలని చెరువుల్లో చేపలు పెంచాం. లక్షలాది గొర్రెలను పంపిణీ చేయమని ధర్నా చేయలేదు. ఎవరూ అడుగలేదు. ప్రభుత్వమే వారికి బ్రహ్మాండంగా చేయడం జరిగింది. ప్రజల అవసరాలు ఎప్పటికప్పుడు తీర్చాం' అని వివరించారు కేసీఆర్.

మీ కండ్ల ముందరే జరిగింది

'పారిశ్రామిక రంగంపై దృష్టి పెట్టాం. పెట్టుబడులు ఆకర్షించాం. సుమారు 20-25లక్షల మంది పిల్లలకు ఉద్యోగాలు ఇప్పించే ప్రయత్నం చేశాం. 40కోట్లు ఉన్న ఐటీ ఎగుమతులను రూ. 2.50లక్షల కోట్లకు పెంచగలిగాం. ఐటీ రంగంలో 7లక్షల మందికి కొత్తగా ఉద్యోగాలు వచ్చాయి. వెయ్యికిపైగా గురుకులాలు తీసుకువచ్చాం. పేద విద్యార్థులకు ఉత్తమ విద్య అందించాం. తెలంగాణలో మూడే మూడు మెడికల్ కాలేజీలు ఉంటే.. 33 కాలేజీలకు పెంచాం. బీఆర్ఎస్ హయాంలో మత కల్లోలం లేదు. కర్ఫ్యూ లేదు.. కల్లోలం లేదు. శాంతిభద్రతలన్నీ బ్రహ్మాండంగా కాపాడి.. ప్రతి ఒక్కరినీ రక్షించే బాధ్యత తీసుకొని కడుపులో పెట్టుకొని చూసుకున్నాం. ఇవన్నీ నా డైలాగులు కాదు, స్టోరీలు కాదు. ఇవన్నీ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ వేదికగా అనేక సందర్భాల్లో వెల్లడించిన విషయాలు. ఆర్‌బీఐ, కాగ్ వెల్లడించిన అధికారిక లెక్కలేనని మీకు మనవి చేస్తున్నాం. నేను చెప్పివనన్నీ మీ కండ్ల ముందరే జరిగింది' అన్నారు.

### కాంగ్రెస్ సర్కార్‌కు ఏ మాయ రోగం వచ్చే..!

### రేవంత్ ప్రభుత్వంపై కేసీఆర్ సెటైర్లు..!!

**కాంగ్రెస్ సర్కార్‌పై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై కేసీఆర్ సెటైర్లు వేస్తూ తన ప్రసంగాన్ని కొనసాగించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏ మాయ రోగం వచ్చే.. ఎన్నెన్ని చెప్పిరి అంటూ ఎద్దెవా చేశారు కేసీఆర్. ఎల్కతుర్తిలో నిర్వహించిన బీఆర్ఎస్ రజతోత్సవ సభలో కేసీఆర్ ప్రసంగించారు.**

కాంగ్రెస్ సర్కార్‌కు ఏడాదిన్నర అయింది.. ఏ మాయం రోగం వచ్చే.. ఏం బీమారి వచ్చే.. ఏమేమి చెప్పిరి.. ఎన్నెన్ని చెప్పిరి.. మీకు కావాల్సింది ఇదే కదా చెప్తా ఇగ.. వాళ్ల కథ చెప్పే ముందు మన కథ కూడా చెప్పాలి కదా.. ఏమేమి మాటలు మాట్లాడింద్రు. వరుసబట్టి గోల్ మాల్ దింపుట్ల, అబద్ధాలు చెప్పడంలో కాంగ్రెస్‌ను మించినోడు లేరు. ఇక్కడ ఉన్నోళ్లు చాలరని చెప్పి ఉన్న గాంధీలు, లేని గాంధీలు, డూప్లికేట్ గాంధీలు ఢిల్లీకెళ్లి దిగారు. స్టేజీల మీద డ్యాన్సులు చేశారు అని కేసీఆర్ ఎద్దెవా చేశారు. కేసీఆర్ రైతు బంధు కింద ఏం ఇస్తుండు.. పదివేలు ఇస్తుండు.. మేం 15 వేలు ఇస్తామని చెప్పింద్రు. పెన్షన్లు 2 వేలు ఇస్తుండు మేం 4 వేలు ఇస్తామని చెప్పింద్రు. ఇద్దరు ఉంటే ఒక్కరికే ఇస్తుండు.. మేం ముసలిది ముసలోడికి ఇద్దరం ఇస్తమని చెప్పింద్రు.. ఇవన్నీ కాంగ్రెసోళ్లు చెప్పింద్రు కదా.. దివ్యాంగులకు కేసీఆర్ 4 వేలు ఇస్తుండు మేం 6 వేలు ఇస్తమంద్రు. ఆడపిల్లలకు స్కూటీలు కొనిస్తామన్నారు. విద్యార్థులకు విద్యాకార్డు కింద ఐదు లక్షల గ్యారెంటీ కార్డు ఇస్తామని ఎన్నో మాటలు చెప్పింద్రు. ఇక ఒకరి వెనుక ఒకరు ఉరిచి.. 2 లక్షల లోన్ తెచ్చుకోండి డిసెంబర్ 9న ఒక కలంపోటుతో ఖతం చేస్తా అని అన్నారు. చేసింద్రా అంటే చేయలేదు అని కేసీఆర్ విమర్శించారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం.. వడ్ల కొనుగోలు కేంద్రాలు పెట్టి కనీస మద్దతు ధర వచ్చేలా.. తడిసినా, రంగు పోయినా, మొలక వచ్చినా.. రైతులు, మన బిడ్డలు కాబట్టి గవర్నమెంట్‌కు 5 వేల కోట్ల నష్టం వచ్చినా కొన్నాం.. బాధకలేదు. కాంగ్రెసోళ్లేమో పబ్లిక్‌ను బొల్తా కొట్టించేందుకు క్వింటాల్‌కు 500 బోనస్ ఇస్తామని చెప్పింద్రు. దీంతో పాటు 420 హామీలు చెప్పారు. కల్యాణలక్ష్మి కింద కేసీఆర్ లక్షా నూటపదహార్లు ఇస్తున్నడు.. మేం తులం బంగారం కలిపి ఇస్తామని చెప్పింద్రు. ఎక్కడన్న వస్తుందా..? అని కేసీఆర్ ప్రశ్నించారు.

హామీలు ఇచ్చుడు కాదు.. పెద్ద పెద్ద బుక్కులు ఊరురా పంచింద్రు. సిగ్గు లేకుండా బాండ్ పేపర్లు రాసిచ్చింద్రు. అడ్డగోలుగా హామీలు ఇచ్చింద్రు.. యేడికెళ్లి ఇస్తారని కాంగ్రెస్ నేతలను అడిగితే.. చేసి చూపిస్తాం.. మాది పెద్ద పార్టీ.. మమ్మల్ని మించిన సిపాయిలు లేరని ఒకడు జబ్బలు చరిచారు.. ఒకడు మెడలు చరిచాడు. డైలాగులు మీద డైలాగులు కొట్టి ఇస్తామన్నారు. ఇచ్చింద్రా లేదు.. రుణమాఫీ చేయలేదు. మధ్యలో ఎంపీ ఎలక్షన్లు వచ్చాయి.. నాకు కాళ్లు విరిగింది.. అయినా నేను బయల్దేరాను.. దీంతో తెలంగాణలో ఎన్ని దేవుండ్లు ఉంటే అన్ని దేవుళ్ల మీద ఒట్టు పెట్టింద్రు. ఇన్ని మాటలు చెప్పి మోసం చేశారు. ఉచిత బస్సు అని పెడితే జుట్లు పట్టుకుని కొట్టుకునేందుకు పనికి వస్తుంది తప్ప ఉపయోగం లేదు. ఈ ఉచిత బస్సు మాకు అవసరం లేదు అని ఆడబిడ్డలు అంటున్నారు. ఊ అంటే ఆ అంటే అబద్దాలు చెబుతున్నారు. మాట్లాడితే బీఆర్ఎస్, కేసీఆర్ మీద నింద వేస్తున్నారు. అడ్డమైన మాటలు మాట్లాడుతూ ఘోరంగా మోసం చేస్తున్నారు అని కేసీఆర్ ధ్వజమెత్తారు.